


విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 14-12-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 74 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# ఆరోగ్యశ్రీ సేవలకు ప్రత్యేక యాప్

## నిర్ధేశించిన వయస్సుల వారందరికీ డబుల్ డోస్‌లు

## ఒమిక్రాన్ నేపథ్యంలో ఆంక్షలు

## ఈనెలాఖరు నాటికి 144 పీఎస్ఏ ప్లాంట్లు అందుబాటులోకి

## వైద్య, ఆరోగ్య శాఖపై సీఎం జగన్ సమీక్ష



తాడేపల్లి ( విజయభాను న్యూస్) : : వీలైనంత త్వరగా వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని జనవరిలోగా నిర్దేశించిన వయస్సుల వారందరికీ డబుల్ డోస్‌లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాక్సినేషన్‌ను త్వరగా పూర్తి చేయడమే కోవిడ్ నివారణకు పరిష్కారమని సీఎం అన్నారు. వైద్య ఆరోగ్య శాఖపై తాడేపల్లిలోని తాన క్యాంప్ కార్యాలయంలో ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం ఆళ్ల నాని, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఎయిర్‌పోర్టుల్లో ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఒమిక్రాన్ నేపథ్యంలో ఆంక్షలు విధించామన్నారు. మరో వారం రోజుల్లో జీన్ సీక్వెన్సింగ్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఫీవర్ సర్వే కంటిన్యూ చేస్తామని అధికారులు తెలిపారు. ప్రభుత్వాసుపత్రుల్లో ఈనెలాఖరు నాటికి 144 పీఎస్ఏ ప్లాంట్లు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.

నాడు- నేడు పనుల ప్రగతిపై సీఎం సమీక్ష

విలేజ్, అర్బన్ క్లినిక్స్ నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాడు- నేడు పనుల ప్రగతిని సమీక్షించిన సీఎం నాడు నేడు కింద చేపడుతున్న ఏ కార్యక్రమమైనా గతానికీ, ఇప్పటికీ తేడా స్పష్టంగా కనిపించాలి. గతంలో ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా ఉందో.. ఫొటోగ్రాఫ్‌లను చూపాలి, కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశం ఎప్పటికప్పుడు సమీక్షచేసుకుంటూ పనులు జోరుగా నడిపించాలన్న ఆరోగ్య శ్రీ సేవలు ఏ ఆస్పత్రిలో దొరుకుతాయనే విషయమై అందరికీ అవగాహన కల్పించాలి, గ్రామ సచివాలయాల్లో


తరువాయి 2లో..




## కాశీలో మృత్యువు కూడా

# మంగళమే

### ప్రధాని నరేంద్ర మోదీ



వారణాసి: ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాశీ విశ్వనాథ్ నడవాను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కాశీ సుందరీకరణ పనులు, గంగా నదిని కలుపుతూ నిర్మించిన ఈ కారిడార్‌ని ప్రజలకు అంకితం చేశారు. 339 కోట్లతో నిర్మించిన ఈ కారిడార్ తొలి దశ పనులు ప్రారంభించిన సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "అందరికీ కాశీ విశ్వనాథుడి ఆశీస్సులు ఉంటాయి. కాశీ విశ్వనాథుడి పాదాలకు నమస్కరిస్తున్నా. ఎన్నో ఏళ్లుగా వేచి చూసిన సమయం ఆసన్నమైంది. కాశీలో అడుగుపెడితే అన్ని బంధాల నుంచి విముక్తి లభిస్తుంది. కాశీలో అడుగు

తరువాయి 2లో..

# సీఎం జగన్‌కు పీఆర్సీ నివేదిక అందజేసిన కమిటీ



అమరావతి ( విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పీఆర్సీ నివేదికను కమిటీ అందజేసింది. చీఫ్ సెక్రటరీ డాక్టర్ సమీర్ శర్మతో పాటు రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ ఎస్ రావత్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్ఆర్) శశిభూషణ్ కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శి సత్యనారాయణ, సీఎంవో అధికారులు హాజరయ్యారు. 14.29 శాతం ఫిట్‌మెంట్‌ను సీఎస్ కమిటీ సిఫార్సు చేసింది. 11వ వేతన సంఘం సిఫార్సులపై సీఎస్ కమిటీ సిఫార్సులు ఇచ్చింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై నివేదికలో కమిటీ ప్రస్తావించింది.

"2018-19లో ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల రూపేణా చేసిన వ్యయం రూ.52,513 కోట్లు. 2020-21 నాటికి వ్యయం రూ.67.340 కోట్లు. 2018-19లో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయంలో ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల మొత్తం 84 శాతం. 2020-21 నాటికి 111 శాతానికి చేరుకుంది. ప్రభుత్వ మొత్తం వ్యయంలో ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల కోసం చేస్తున్న వ్యయంలో 2018-19లో 32 శాతం.. 2020-21 నాటికి 36 శాతానికి చేరింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఈ వ్యయం ఏపీలోనే అధికం. 2020-21లో తెలంగాణలో ఇది కేవలం 21 శాతమేనని" కమిటీ పేర్కొంది.

"రాష్ట్ర విభజన ఆర్థిక పరిస్థితులపై పెను ప్రభావం చూపింది. తెలంగాణలో సగటు తలసరి ఆదాయం రూ.2,37,632 కాగా, ఏపీలో కేవలం రూ.1,70,215 మాత్రమే. రూ.6,284 కోట్ల విద్యుత్ బకాయిలు ఇంకా తెలంగాణ నుంచి రావాలి. రెవెన్యూ లోటు కింద రూ.18,969 కోట్లు కేంద్రం ఇవ్వాలి. కోవిడ్ కారణంగా ఆర్థిక పరిస్థితి మరింత దిగజారింది. కోవిడ్ కారణంగా రూ.20వేల కోట్ల అదనపు భారం పడింది. కష్టాల్లో కూడా ప్రభుత్వం ఉద్యోగుల ప్రయోజనాల కోసం అనేక నిర్ణయాలు తీసుకుంది. 2019, జులై 1న 27 శాతం ఐఆర్ ఇచ్చింది. ఐఆర్ రూపేణా ఉద్యోగులకు రూ.11,270 కోట్లు, పెన్షన్లకు రూ.రూ.4,569 కోట్లు చెల్లించాం.

అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు సహా వివిధ కేటగిరీలకు

తరువాయి 2లో..

## ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో

# విజయసాయి రెడ్డి భేటీ



న్యూఢిల్లీ ( విజయభాను న్యూస్) : వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకులు వి.విజయసాయి రెడ్డి సోమవారం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో పార్లమెంట్‌లోని ఆమె కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రుణ సేకరణపై విధించిన సీలింగ్, రిసోర్స్ గ్యాప్ ఫండింగ్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కడపలో ఏర్పాటు చేస్తున్న వైఎస్సార్ స్టీల్ కార్పొరేషన్‌తోపాటు రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై ఆమెతో చర్చించారు.

## ఒమిక్రాన్ తొలి మరణం నమోదు

లండన్ : ప్రపంచ దేశాలను కలవరపెడుతున్న ఒమిక్రాన్ వేరియంట్‌తో తొలి మరణం నమోదైంది. యూకేలో వేరియంట్ సోకినవారిలో ఓ వ్యక్తి మృతిచెందినట్టు బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ ధ్రువీకరించారు. ఒమిక్రాన్ వేరియం ట్ భారీ అలలా ముంచుకొస్తోందంటూ ప్రధానమంత్రి హెచ్చరిక చేసిన కొన్ని గంటల్లోనే ఈ వేరియంట్‌తో తొలి మరణం చోటుచేసుకోవడం గమనార్హం. మరోవైపు, ఒమిక్రాన్ యూకేలో కార్చిచ్చులా వ్యాపిస్తుండటంతో బూస్టర్ డోసు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. డెల్టా కంటే వేగంగా వ్యాపిస్తోన్న ఒమిక్రాన్ కేసులతో బ్రిటన్ వణికిపోతోంది. ప్రతి రెండు మూడు రోజులకు అక్కడ కొత్త వేరియంట్ కేసులు రెట్టింపవుతున్నాయి. ఆదివారం ఒక్కరోజే యూకేలో 1239 ఒమిక్రాన్ కేసులు రావడం యూకేలో ఈ వేరియంట్

తరువాయి 2లో..

## సంపూర్ణ గృహ హక్కు రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున



విశాఖపట్నం (విజయ భాను న్యూస్) : జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం లో లబ్ధిదారులకు శాశ్వత గృహ హక్కు కల్పించే రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని అన్ని మండలాల, తాహసిల్దార్ లు, ఎంపీడీవోలు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ లతో ఈ విషయమై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంపూర్ణ గృహ హక్కు పట్టాలను కలిగి ఉన్నట్లయితే చేకూరే లాభాలను లబ్ధిదారులకు తెలియజేసి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ముందుకు వచ్చిన వారికి వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన అవకాశం వినియోగించుకో వాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసే విధివిధానాలను గూర్చి జిల్లా రిజిస్ట్రార్ అధికారులకు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పాల్గొనగా కలెక్టర్ కార్యాలయం నుండి జెసి ఎం.వేణుగోపాల్ రెడ్డి, హౌసింగ్ జెసి కల్పనా కుమారి, గృహ నిర్మాణ శాఖ పి డి శ్రీనివాస్, ఇన్చార్జ్ డిఆర్ఓ రంగయ్య, జడ్పీ సీఈఓ నాగార్జునసాగర్, వివిధ మండలాల గృహనిర్మాణ శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.





# గాజువాక వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ 2021-2023 నూతన కార్యవర్గం ఎన్నిక



గాజువాక : (విజయభాను న్యూస్): గాజువాక వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ 2021-2023 నూతన కార్యవర్గాన్ని ఆదివారం ప్రకటించారు. సీనియర్ జర్నలిస్టులు ఈ కార్యవర్గంలో ప్రధానపాత్ర పోషిస్తున్నారు. గౌరవ సలహాదారులుగా ఎస్. జగదీష్, గౌరవ అధ్యక్షులుగా డి. నారాయణరావు, అధ్యక్షులుగా కుప్పిలి సూర్యప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కృష్ణశ్రీ కాండ్రేగుల, ప్రధాన కార్యదర్శి పి.సన్యాసిరావు కోశాధికారిగా ఎల్. రాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అటాక్స్ కమిటీ అధ్యక్షులుగా తిలక్, ఉపాధ్యక్షులుగా జె.సుధాకర్, కె.ఈశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా జి. రాంబాబు, కార్యదర్శులుగా టి.రమణారావు, శశిభూషణరావు, సంయుక్త కార్యదర్శిగా ఎన్.సంతోష్ కుమార్, సాంస్కృతిక కార్యదర్శిగా ఎం.శ్రీనివాసరావు, ఈసీ సభ్యులుగా బి.రామకృష్ణ, ఎస్.ఎం. కృష్ణ, జి.ఆనంద్, మహ్మద్ కాజా, ఎం.అప్పలరాజు, ఎన్. పైడిరాజు, ఎం.కనకరాజు, పి.ప్రకాశ్, ఎం. రామచంద్రరావు, ఎం.సందీప్, బాలు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ గాజువాక పారిశ్రామిక ప్రాంతంలోని జర్నలిస్టులు, కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు ఆరోగ్య భీమా కార్డులు, సంక్షేమ నిధి కోసం పాటుపడతామన్నారు. అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గాజువాకలోని పలు సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు అభినందించారు.

# పారిశ్రామిక ప్రగతిని యువత అవగాహన చేసుకోవాలి

*- హెచ్ పిసిఎల్ ఆధ్వర్యంలో ప్రారంభమైన స్టూడెంట్స్ స్టడీ విజిట్ ప్రోగ్రాం*




ములగాడ : పారిశ్రామిక ప్రగతిని యువత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని హెచ్ పిసిఎల్ విఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. రతన్ రాజ్ అన్నారు. సోమవారం ఉదయం హెచ్ పిసిఎల్ ప్రాంగణంలో స్టూడెంట్స్ స్టడీ విజిట్ ను ఆయన ప్రారంభించారు. నగరంలోని కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు పరిశ్రమలపై ప్రధానంగా హె పిసిఎల్ పై అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసి అమలు చేయడం జరుగుతోందన్నారు. హెచ్ పిసిఎల్ జిఎం హెచ్ ఆర్ కె.నగేష్ మాట్లాడుతూ విద్యార్థులు దేశ అభ్యున్నతికి పారిశ్రామిక ప్రగతి ఎంతో ఆవశ్యకమన్నారు. దీనిలో భాగంగా పాఠశాల స్థాయి నుంచి, కళాశాల స్థాయి వరకు విద్యార్థులకు హెచ్ పిసిఎల్ ప్రగతి, విస్తృతి, అభివృద్ధిని తెలియజేయడం జరుగుతోందన్నారు. తద్వారా విద్యార్థుల్లో అవగాహన, శాస్త్రీయ అంశాలపై మెరుగైన ఆసక్తి ఏర్పడతాయన్నారు. విద్యార్థుల జ్ఞానాన్ని మరింత పెంపొందించడానికి, జ్ఞానాన్వేషణ, ఉత్సుకతను పెంపొందించే దిశగా కార్యక్రమం నిలుస్తుందన్నారు పారిశ్రామిక ప్రగతిలో యువతను భవిష్యత్తులో భాగం చేసే విధంగా ఈ స్టడీ విజిట్ ఉపకరిస్తుందన్నారు. హైడ్రో కార్బన్ పరిశ్రమ ఎంతో కీలకంగా నిలుస్తున్నాయని విద్యార్థులకు వివరించారు.

ఈ సందర్భంగా హెచ్ పిసిఎల్ పనితీరును తెలియజేస్తూ తీర్చిదిద్దిన ప్రత్యేక బ్రోచర్ను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ పిసిఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో రీసెర్చ్, హెల్త్ సెంటర్ లను ప్రారంభించిన ధర్మాన



శ్రీకాకుళం (విజయ భాను న్యూస్) :: ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రీసెర్చ్ సెంటర్, హెల్త్ సెంటర్ ను స్థానిక ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో రెండు విభాగాలు ప్రారంభించడం ఆనందదాయకం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిగ్రీ చదువుల్లో వినూత్న సబ్జెక్టులు కాలేజీలో పరిచయం చేయడం శుభపరిణామం అని అన్నారు. విద్యార్థులు గతంలో లాగ కాకుండా విలక్షణమైన ఆలోచనా ధోరణిలో ఉద్యోగ అవకాశాలు కల్పించే సబ్జెక్టులు ఎంచుకుని ఉన్నత చదువులు దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా విద్యకి అగ్రతాంబూలం ఇస్తుందని దాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. కళాశాలకు కావాల్సిన వసతులు కల్పించేదిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి. సురేఖ మాట్లాడుతూ కళాశాలలో కావాల్సిన వసతులు కల్పనకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏవో సూర్యప్రకాష్, ఏఎల్ వో రాపయ్య, నోడల్ జె కె సి కో ఆర్డినేటర్ డి. పైడితల్లి, దుంపల సన్యాసిరావు, నటుకుల మోహన్, వాన కృష్ణ చంద్, కోణార్క్ శ్రీను, గుంట తులసీరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న పాడేరులో యుమహో వాలీబాల్ టోర్నమెంట్



కొయ్యూరు (విజయ భాను న్యూస్) : ఈ నెల 24వ తేదీన పాడేరు నందు ఏజెన్సీ 11 మండలాల నుంచి 16 టీమ్స్కు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని కొయ్యూరు సిఐ స్వామినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రథమ బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.25వేలు, తృతీయ బహుమతి రూ.15వేలు, ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలిచిన టీమ్లకు టీ షర్ట్స్ కూడా బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ఫైనల్ టోర్నమెంట్కు సెలక్ట్ అయ్యే ప్రతి టీముకు వాలీబాల్ కిట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు గాను ముందుగా కొయ్యూరు మండల పరిధిలో ఉన్న వారు వాలీబాల్ టోర్నమెంట్కు రిజిస్ట్రేషన్ను ఈ నెల 13, 14, 15వ తేదీల్లో కొయ్యూరు పోలీసుస్టేషన్కు వచ్చి వారి టీమ్ పేర్లను రిజిస్టర్ చేసుకుంటే అందులోనుంచి మెరుగైన టీమ్ను సెలెక్ట్ చేసి పాడేరు నందు గల ఫైనల్ టోర్నమెంట్ పంపించడం జరుగుతుందన్నారు.

# సాగులో ఉన్న భూములకు పట్టాలు మంజూరు చేయాలి




వి.మాడుగుల (విజయభాను న్యూస్) : గిరిజనులు సాగులో ఉన్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కార్లీ భవాని,ఈరట నరసింహ మూర్తి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేశారు. మండలంలో ఎల్ గవరవరం, జేడీ పేట గ్రామాలలో గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారని వారికి వెంటనే పట్టాలు మంజూరు చేయాలన్నారు. అనంతరం ఎమ్మార్వో పివి రత్నం కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రు తల పోతురాజు, శ్రీను, లక్ష్మణరావు, దేముడు, రమణ, నాయుడు తదితర గిరిజనులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ గా శిరీష రాణి



వి.మాడుగుల (విజయభాను న్యూస్) : మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా శిరీష రాణి శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ లెక్చరర్గా పనిచేస్తున్న అప్పల సత్యం ప్రిన్సిపల్ గా అదనపు బాధ్యతలు నిర్వహించేవారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాకలపాటి శిరీష రాణి ని ఈ సందర్భంగా కళాశాల కమిటీ చైర్మన్ శ్రీనాధు శ్రీనివాసరావు అభినందించారు.

# నెట్ వర్క్ పనిచేయక బ్యాంకు లబ్ధిదారుల అవస్థలు



వి.మడుగుల (విజయభాను న్యూస్) : మండల కేంద్రమైన మాడుగుల లో సోమవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెట్వర్క్ పనిచేయకపోవడంతో బ్యాంక్ కు వచ్చిన లబ్ధిదారుల అవస్థలు పడ్డారు. సోమవారం రోజున మాడుగుల లో వారపు సంత కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బ్యాంకు నుండి తమ ఖాతాల్లో నగదు తీసుకోవడానికి, వేయడానికి ఎక్కువగా వస్తూ ఉంటారు. సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెట్ వర్క్ పని చేయకపోవడం వల్ల లబ్ధిదారుల బ్యాంకు లావాదేవీలు జరపడానికి ఇబ్బంది పడ్డారు. దీనిపై బ్యాంకు మేనేజర్ గౌతమ్ ని సంప్రదించగా బ్యాంక్ నెట్వర్క్ పని చేయడం లేదని మరమ్మతులు చేస్తున్నామన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించుకున్న ఎమ్మెల్యే రోజా



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివార్ని నగరి ఎమ్మెల్యే రోజా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆమెకు ఆలయ మర్యాదలతో ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత. పూర్ణచంద్ర ప్రసాద్,దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధ రావు, పిఆర్వో కొండలరావు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అంద జేయగా ఈవో త్రినాధరావు శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.

ఈ కార్యక్రమంలో...

ఆలయ సూపరిం టెండెంట్ పర్వత.నరేష్,టెంపుల్ ఇన్స్పెక్టర్ అడ్డాల.గోవిందు,ఐ.వి.రామారావు,శంఖవరం మండల ఉపాధ్యక్షుడు ధారా.వెంకటరమణ,స్దానిక వైసీపీ నాయకులు ఆశిన.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఆరోగ్యశ్రీ సేవలకు ప్రత్యేక యాప్

దీనికి సంబంధించిన హోర్డింగ్స్ పెట్టాలి, ఆరోగ్య శ్రీ సేవలందాలంటే ఎక్కడకు వెళ్లాలన్నదానిపై వారికి అందుబాటులో సమాచారం ఉండాలి విలేజ్ క్లినిక్స్ అనేది రిఫరల్ పాయింటల్ కావాలి, విలేజ్ క్లినిక్స అందుబాటులోకి వచ్చేంతవరకూ గ్రామ సచివాలయంలో ఏఎన్ఎం ఈ బాధ్యత తీసుకోవాలి ఏ ఆస్పత్రికి వెళ్లాలి, ఎక్కడ ఆరోగ్య శ్రీ సేవలు చేయించుకోవాలన్నదానిపై వారికి సరైన సమాచారం, మార్గదర్శకత్వం ఇవ్వాలి, 108 ఆస్పత్రుల్లో కూడా ఇలాంటి సమాచారం ఉండాలి. ఇలాంటి సేవలకు కూడా 104ను డెవలప్ చేయాలి, ఆరోగ్య శ్రీలో రిఫరెల్ అన్నది చాలా కీలకమైన విషయం, ఇది పథకాన్ని మరింత బలోపేతం చేస్తుంది. అధికారులు దీనిపై దృష్టిపెట్టాలి, క్యాన్సర్ రోగులకు సూపర్స్పెషాల్టీ సేవలు అందాలి: సీఎం మూడు ప్రాంతాల్లో కనీసం మూడు స్పెషాల్టీ ఆస్పత్రులు ఉండాలి. దీనివల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రోగులకు ఉండదు. అంతేకాకుండా క్యాన్సర్ రోగులకు చికిత్సలు పూర్తిస్థాయిలో ఆరోగ్య శ్రీ కింద సేవలు అందాలి కొత్తగా తీసుకు వస్తున్న 16 మెడికల్కాలేజీల్లో సూపర్ స్పెషాల్టీ సేవలు అందుతాయి, అవి కాకుండా క్యాన్సర్ చికిత్సకోసం మరో మూడు సూపర్ స్పెషాల్టీ సేవలు అందాలి, వీటితో పాటు ఇదివరకే చెప్పిన విధంగా చిన్నపిల్లల కోసం ప్రత్యేకంగా మూడు ఆస్పత్రులను తీసుకు వస్తున్నాం: ఆస్పత్రుల్లో పెట్టిన ఆరోగ్య మిత్ర వ్యవస్థను బలోపేతం చేయాలి రోగులకు సమర్థవంతంగా సేవలు అందేలా వ్యవస్థ అందాలి, 108, 104 వాహనాలు అత్యంత సమర్థవంతంగా ఉండాలని సీఎం ఆదేశం. నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావు ఉండకూడదన్న రోగులకు సమర్థవంతంగా సేవలు అందించడంలో వాహనాల నిర్వహణ కీలకమన్న జిల్లాను ఒక యూనిట్గా తీసుకుని బఫర్ వెహికల్స్ పెట్టుకుని, ఎప్పటికప్పుడు వాహనాలను మెయింటినెన్స్ చేయాలన్న ఆరోగ్య ఆసరా కింద డిశ్చార్జి అయిన రోజునుంచే వారికి డబ్బు అందాంటూ పునరుద్ఘాటించిన విశాఖపట్నంలో కొత్త ఎంఐఆర్ఐ, కాకినాడలో ఎంఐఆర్ఐ, కాథ్ ల్యాబ్, కర్నూలులో క్యాథ్ల్యాబ్పపాడేరు, అరుకుల్లో అనస్తీషియా, ఆప్థాలమిక్ మరియు ఈఎన్టీ ఏర్పాటుకు సీఎం గ్రీన్సిగ్నల్

దాదాపు రూ. 37.03 కోట్లు ఖర్చుచేయనున్న ప్రభుత్వం సమర్థవంతంగా ఆరోగ్య శ్రీ సేవలకు ప్రత్యేక యాప్ ఇందులో సందేహాలను నివృత్తిచేసే ఏర్పాటూ ఉండాలన్న యాప్ను ఆరోగ్య మిత్రలకు ఇవ్వనున్న ఆరోగ్య శ్రీ ట్రస్ట్

వారికి సెల్ఫోన్లు సమకూర్చేందుకు సీఎం గ్రీన్సిగ్నల్ విలేజ్ క్లినిక్స్ ద్వారా ఎప్పటికప్పుడు గాలి, నీరు, పరిసరాల పరిస్థితులపైన నిరంతరం నివేదికలు రావాలన్న ఈ నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవాలన్న ముఖ్యమంత్రి

కలెక్టర్లు, జేసీలను భాగస్వాములుగా చేయాలన్న రక్త హీనతను నివారించడానికి తీసుకుంటున్న చర్యలను వివరించిన అధికారులు, ఆరు రకాల చర్యలను తీసుకుంటున్నామన్న అధికారులు రక్త హీనత నివారణా చర్యల్లో దేశంలోనే ఏపీ నంబర్ ఒన్గా నిలిచిందన్న అధికారులు 75.3 పాయింట్లతో ఇండెక్స్లో ప్రథమస్థానంలో నిలిచిందన్న అధికారులు, అంగన్వాడీలు, విలేజ్క్లినిక్స్ .. వీటన్నింటి ద్వారా రక్తహీనత నివారణా కార్యక్రమాలు చురుగ్గా సాగాలన్న సీఎం డీ వార్మింగ్కు వినియోగించే మందుల నాణ్యతపై అధికారులు దృష్టిపెట్టాలన్న జీఎంపీ ప్రమాణాలు ఉండాలన్న ముఖ్యమంత్రి ప్రభుత్వాసుపత్రుల్లో సిబ్బంది నియామకానికి తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగిన సీఎం

ఫిబ్రవరి చివరికల్లా మొత్తం ప్రక్రియ ముగుస్తుందన్న అధికారులు ప్రతి ఆస్పత్రిలో బెడ్ల సంఖ్య, వైద్యుల సహా సిబ్బంది సంఖ్యపై బోర్డులు కూడా ఉంచాలన్న సిబ్బంది లేమి వల్ల ఈ సేవలు అందలదేన్న మాట వినిపించకూడదన్న ఆసత్పుల్లో మౌలిక సదుపాయాలను జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, తగిన సిబ్బంది ఉండచడం.. ఈరెండు అత్యంత ముఖ్యమైన అంశాలని అధికారులకు స్పష్టంచేసిన ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలపట్ల ప్రజలకు విశ్వాసం, నమ్మకం ఉండేలా వాటిని తీర్చిదిద్దాలన్న అధికారులు ప్రత్యేక ధ్యాస, శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలను ప్రజలకు అందించడంలో సిబ్బంది సహకారం, భాగస్వామ్యం చాలా అవసరమన్న సీఎం

ప్రభుత్వ ఉద్దేశాలను, ప్రజలకు సేవలందించడంలో లక్ష్యాలను వారికి వివరించాలన్న వారి సహకారంతో మంచి ఫలితాలు సాధించాలన్నరు.

# సీఎం జగన్కు పీఆర్సీ నివేదిక అందజేసిన కమిటీ

చెందిన ఉద్యోగులకు వేతనాలు పెంచాం. 3,01,021 ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు పెంచింది. జీతాల రూపంలో ప్రభుత్వ ఖర్చు రూ.1198 కోట్ల నుంచి రూ.3187 కోట్లకు పెరిగింది. కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ సహా ఇతర ప్రయోజనాలు కల్పించారు. ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షల పరిహారం అమలు చేస్తోంది. ఏపీఎస్ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేశారు. దీని వల్ల 2020 జనవరి నుంచి ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారారు. 2020, జనవరి నుంచి అక్టోబర్ 2021 వరకు ప్రభుత్వంపై రూ.5380 కోట్ల పడిందని" కమిటీ పేర్కొంది.

పరిపాలనా సంస్కరణలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను ప్రభుత్వం తీసుకొచ్చింది. 1.28 లక్షల మంది శాశ్వత ఉద్యోగులను తీసుకుంది. ఏడాదికి రూ.2300 కోట్ల భారం ప్రభుత్వంపై పడింది. ఆరోగ్య రంగంలో డాక్టర్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బందిని నియమించాం. దీని వల్ల అదనంగా ఏడాదికి ప్రభుత్వంపై రూ.820 కోట్ల భారం. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం అప్కాస్ను ప్రారంభించారు. అప్కాస్ రూపంలో ఏడాదికి ప్రభుత్వంపై రూ.2040 కోట్ల భారం పడిందని" కమిటీ నివేదికలో పేర్కొంది.

**ప్రభుత్వంపై 8వేల నుంచి 10వేల కోట్లు భారం: సీఎస్**

ముఖ్యమంత్రికి పీఆర్సీ నివేదిక అందజేసిన అనంతరం చీఫ్ సెక్రటరీ డాక్టర్ సమీర్ శర్మ మీడియా సమావేశంలో మాట్లాడారు. పీఆర్సీ నివేదికను ఉద్యోగ సంఘాలకు అందిస్తామన్నారు. నివేదికను వెబ్సైట్లో అప్లోడ్ చేస్తామని తెలిపారు. అనేక అంశాలను సిఫారసు చేశామన్నారు. ప్రభుత్వంపై రూ.8 వేల నుంచి 10వేల కోట్ల భారం పడనుందని.. ఫిట్మెంట్పై సీఎంకు 11 ప్రతిపాదనలు ఇచ్చామని సీఎస్ పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు, కేంద్రం ఇచ్చిన ఫిట్మెంట్ను పరిశీలించామని సీఎస్ తెలిపారు.

# ఒమిక్రాన్ తొలి మరణం నమోదు

ఉద్ధృతికి నిదర్శనం. యూకేలో దాదాపు 3100కు పైగా ఒమిక్రాన్ కేసులు నమోదయ్యాయి.

యూకేలో నవంబర్ 27న ఒమిక్రాన్ కేసు తొలిసారి వెలుగుచూసింది. దీంతో బోరిస్ జాన్సన్ పలు కఠిన ఆంక్షలు అమలుచేస్తున్నారు. అలాగే, ఆదివారం ఆయన ఈ వేరియంట్ సోకకుండా రక్షణ కొరకు బూస్టర్ డోసు వేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీంతో బూస్టర్ డోసు కోసం వ్యాక్సినేషన్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున జనం బారులు తీరుతున్నారు. పశ్చిమ లండన్లోని పెడ్డింగ్టన్ సమీపంలో ఓ వ్యాక్సినేషన్ క్లినిక్ని సందర్శించిన సందర్భంగా బోరిస్ జాన్సన్ మాట్లాడుతూ.. దురదృష్టవశాత్తు ఒమిక్రాన్ కారణంగా ఆస్పత్రిలో చేరుతున్నవారి సంఖ్య పెరుగుతోందన్నారు. ఈ కొత్త వేరియంట్ సోకినవారిలో కనీసం ఒకరు చనిపోయినట్టు సమాచారం అందిందని తెలిపారు. ఒమిక్రాన్ వేరియంట్ ప్రభావాన్ని తక్కువగా అంచనా వేసి ఉదాసీనతతో ఉండొద్దని హెచ్చరించారు.

## కాశీలో మృత్యువు కూడా మంగళమే

పెట్టగానే అంతరాత్మ మేల్కొంటుంది. కాశీ చరిత్రలో ఇవాళ నూతన అధ్యాయం రచించాం. భారత ప్రాచీనతకు, సంప్రదాయానికీ ఈ కొత్త నడవా ప్రతీక. ఈనాటి కార్యక్రమంతో గంగా నది ప్రసన్నమైంది" అన్నారు.

**కాశీ.. ప్రేమ పరంపరకు చిరునామా!**

"కాశీ విశ్వనాథుడి దర్శనానికి దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. కొందరు వారణాసి అంశాన్ని కూడా రాజకీయం చేశారు. కాశీలో శివుడి ఆజ్ఞ లేనిదే ఏమీ జరగదు. నడవాను ప్రారంభించడం నాకు గర్వకారణం. రాత్రింబవళ్లు కష్టపడిన సీఎం యోగి ఆదిత్యనాథ్ బృందాన్ని అభినందిస్తున్నా. కాశీ.. ప్రేమ పరంపరకు చిరునామా. కాశీలో మృత్యువు కూడా మంగళమే. కాశీలో ప్రతీ జీవిలోనూ ఆ విశ్వేశ్వరుడే కనబడతాడు. కరోనా సమయంలోనూ కాశీలో పనులు వేగంగా జరిగాయి. ఇక్కడి నుంచి ఎంతో మంది స్ఫూర్తి పొందారు. మెగా కాశీ విశ్వనాథ్ కారిడార్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామ్యమైన అందరికీ ధన్యవాదాలు" చెప్పారు.

**ఎన్నో సుల్తాన్ రాజ్యాలు వచ్చాయి, పోయాయి.. కానీ!**

కాశీ నాగరికత, వారసత్వాన్ని ప్రధాని కొనియాడారు. ఎన్నో సుల్తాన్ రాజ్యాలు వచ్చాయి.. పోయాయి.. కానీ బెనారస్ మాత్రం అలాగే ఉందన్నారు. "దురాక్రమణదారులు ఈ నగరంపై దాడి చేశారు.. నాశనం చేసేందుకు ప్రయత్నించారు.

## ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనువాస్ ను కలిసిన సుందరపు



పరవాడ (విజయభాను న్యూస్) : నూతనంగా ఎమ్మెల్సీగా పదవిబాద్యతలు చేపట్టిన ఎమ్మెల్సీ వంశీ కృష్ణ శ్రీనువాస్ యాదవ్ ను వైసిపి జిల్లా యువజన విభాగం ప్రదానకార్యదర్శి సుందరపు శ్రీనువాస్ సోమవారం పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరము దుశాలువాతో సత్కరించారు. అనంతరము వంశీకృష్ణ శ్రీనువాస్ యాదవ్ రానున్న రోజుల్లో మరిన్నీ ఉన్నత పథవులు పొందాలని అకాక్షించారు.

## అందరూ సమానమే అనే భావన కల్పించేలా బోధించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి ఐక్య క్రిస్మస్ లో పిలుపు



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) (విజయభాను న్యూస్) : సమాజంలో అన్ని వర్గాల వారు సమానమేనని, ఆ భావన పసిపిల్లల స్థాయి నుండే అవగాహన కల్పించేలా బోధించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం సీబిఎం కాంపౌండ్ లోని చర్చిలో జరిగిన ఐక్య క్రిస్మస్ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అధికంగా అసమానతలు అధికంగా ఉన్నాయి అన్నారు. ఆర్థికపరమైన, సామాజిక స్థితి పరమైన, కుల పరమైన భేదాలు సృష్టిస్తూ మహిళలనూ, పదవుల్లో ఉన్న వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఘనంగా పాస్టర్లంతా ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయకులు చోటి, లగుడు స్వామి, ఏ ఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్త కుటుంబాన్ని అండగా ఉంటాం

### జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



గొలుగొండ (విజయభాను న్యూస్) : ఇటీవలే మృతి చెందిన జనసేన కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. ఇటీవల మృతి చెందిన గొలుగొండ మండలం రాజుపేట గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త సబ్బవరం నాయుడు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సూర్య చంద్ర మాట్లాడుతూ అతిచిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఎదిగొచ్చిన కొడుకు ఇలా అనంతలోకాలకు వెళ్లిపోవడంతో ఆ కుటుంబంలో తీరని విషాదం మిగిల్చిందన్నారు. నాయుడు తల్లిదండ్రులకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని చెప్పారు. ఇటువంటి కష్టం ఎవరికి రాకూడదని అభిప్రాయపడ్డారు. ఇక్కడ తోటి జనసైనికులతో ఎంతో ఉత్సాహంగా ఉండేవాడని, గొలుగొండ మండలంలో జనసేన పార్టీ బలోపేతం చేసే విధంగా ప్రయత్నం చేసేవాడన్నారు. అటువంటి కార్యకర్త ఈరోజు లేకపోవడం తీరని లోటన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తల సంక్షేమం కోసం ప్రతి కార్యకర్తకు రూ.5లక్షల ఇన్స్యూరెన్స్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేశారని, సబ్బవరం నాయుడు కుటుంబానికి ఇన్సూరెన్స్ వచ్చే విధంగా రాష్ట్ర నాయకత్వానికి తెలియజేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో...

గొలుగొండ మండలం నాయకులు రేగుపండ్ల శివ, గండం దొర బాబు, గొర్రెపాటి లోవ, బండారు శ్రీనివాస్, లోకారపు అప్పారావు, నర్సింగరావు, కాపా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కష్టాల్లో ఉన్న వారికి సేవ చేయడమే మన బాధ్యత

### - మాడుగుల టీడీపీ నాయకులు పైలా ప్రసాదరావు




దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : కుల,మతాలకు అతీతంగా కష్టాల్లో వున్న నిరుపేదలకు సహాయం అందించడం ప్రతీ ఒక్క పౌరుని బాధ్యత అని మాడుగుల తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. విశాఖపట్నం జిల్లా గాజువాక మండలం అక్కిరెడ్డిపాలెం కు చెందిన సద్గుర్ చిన్మయ్ వెల్ఫేర్ ట్రస్ట్ ప్రతినిధులు దేవరాపల్లి మండలంలోని గిరిజన గ్రామాల్లో చేపట్టిన రగ్గుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. దేవరాపల్లి మండలంలోని చిన గంగవరం శివారు రేగులబంధ, సంతాపాలెం, చింతలపాలెం, వెలంబైల్ గ్రామాల్లో ఐదు వందల మంది నిరుపేద గిరిజనులకు రగ్గులను పైలా ప్రసాదరావు చేతుల మీద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లెక్కల సత్యనారాయణ, ట్రస్ట్ సభ్యులు నాడ అప్పలరాజు, తోట ఆది నారాయణ, జామి గోవింద హాజరయ్యారు. ఈ కార్యక్రమం మొత్తం దేవరాపల్లి మండల పైలా యువసేన అధ్యక్షుడు గర్రెడ్డి కొండలరావు(జి.కె) అధ్యర్యంలో జరిగింది. ఇంకా

ఈ కార్యక్రమంలో...

గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు వాలబు జనార్ధనదోర అద్దిపల్లి పైడితల్లి ఏనుకుల సింహాచలం, బొర్రబోయేన శ్రీను, రాం, అచ్చిబాబు, పూసపటి దుర్గాలు, దేముడు, తదితరులు పాల్గొన్నారు.

## గాదిగూమి జలపాతంలో కొట్టుకుపోయిన మృతదేహం లభ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం గాదిగూమి జలపాతం నందు ఆదివారం నీటిలో కొట్టుకు పోయిన మృతదేహం లభ్యమైంది. ఫోటో తీసుకుంటూ సడ్డా రమణబాబు(32)అనే వ్యక్తి కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ఈ మేరకు మృత దేహం సోమవారం సాయంత్రం లభ్యమైంది.



రమణబాబు మృతదేహం

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే నాగిరెడ్డి



గాజువాక : (విజయభాను న్యూస్) : నియోజకవర్గంలోని జర్నలిస్ట్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. నూతనంగా ఎన్నికైన గాజువాక వర్కింగ్ జర్నలిస్ట్ వేల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే నాగిరెడ్డిని ఘనంగా సత్కరించారు. సోమవారం టిఎన్ఆర్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గాజ్వా నూతన కమిటీకి ముందుగా తన శుభాకాంక్షలు తెలిపారు. గాజువాకలో జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే జర్నలిస్టు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు తమ మీడియా, పత్రికల ద్వారా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని అయితే వాటిని సకాలంలో ప్రజలకు చేర్చే బాధ్యత విలేకరులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘం ప్రతినిధులు సూర్యప్రసాద్, సన్యాశిరావు, రాంబాబు, కృష్ణ, కృష్ణశ్రీ, హరి, సంతోష్, జోగారావు, కనకరాజు తదితరులున్నారు.

## దేవాలయ నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మాకవరపాలెం మండల కేంద్రంలో పోతులూరి వీరబ్రహ్మంగారి దేవాలయం నిర్మించుటగాను స్థలంను ఇప్పించాలని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీకి సోమవారం వైసీపీ నాయకులు రుత్తల సర్వం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సుమారు 200 విశ్వబ్రాహ్మణ కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని...

వీరికి ఎక్కడ దేవాలయం లేదని మండల పరిషత్ సంబంధించిన కొంత స్థలం ఉందని ఆ స్థలంలో గుడి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు.

## ఎమ్మెల్సీ వంశీకృష్ణ ని కలిసిన

### భీమిలి పట్టణ వైసీపీ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం నగర వైసీపీ అధ్యక్షులు ఎం.ఎల్. సి.వంశీకృష్ణ ని మర్యాద పూర్వకంగా భీమిలి పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నవరత్న కంపెనీ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కు

## ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా కెఎన్‌పి.చక్రవర్తి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భారత ప్రభుత్వ ఓడ రేవులు, నౌకాయానం, జల మార్గాల మంత్రిత్వ శాఖ, ప్రతిష్ఠాత్మక నవరత్న కంపెనీ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కు ఇండిపెండెంట్ డైరెక్టర్ గా కె.ఎన్.పి చక్రవర్తి ని నియమించింది. దేశవ్యాప్తంగా అయిదుగురు ఇండిపెండెంట్ డైరెక్టర్లను నియమించగా అందులో చక్రవర్తి ఒకరు. రెండు దశాబ్దాలకు పైగా భారతీయ జనతా పార్టీలో చురుకుగా చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో పని చేసినందువల్ల చక్రవర్తికి దక్కిన సువర్ణ అవకాశం. ఈ పదవిలో చక్రవర్తి మూడు సంవత్సరాలు కొనసాగనున్నారు. చక్రవర్తి పార్టీలో విశాఖ యువమోర్చా అధ్యక్షుడిగా, ఉమ్మడి రాష్ట్రానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, మరొకసారి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా, పని చేయడమే కాకుండా 2012 పాయకరావుపేట బై ఎలక్షన్ లో బిజెపి తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఉన్నారు. ఇంతటి అవకాశం ఇచ్చినందుకు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీమతి పురంధరేశ్వరి, జాతీయ కార్యదర్శి వై సత్య కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జి, ఎమ్మెల్సీ పి వి ఎన్ మాధవ్, విశాఖ పార్లమెంటు జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర రెడ్డి లకు చక్రవర్తి ధన్యవాదాలు తెలియజేశారు.

**IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XIV ADDITIONAL METROPOLITAN MAGISTRARE AT BHEEMUNIPATNAM**

**O.S. 200 / 2020**

Between:

Karur Vysya Bank, rep. by its Branch Manager, Madhurawada Branch … Plaintiff

And:

Sri Kadeyam Manga Reddy and another … Defendants

**NOTICE**

To,

D 1: Mr. Kadeyam Manga Reddy, S/o. K. John Reddy, Hindu, aged about 32 years, residing at Plot No. 13, Sandeepini Nagar, Yendada, Near GITAM Engineering College, Visakhapatnam-530045.

D 2: Smt N. Kavitha, W/o. Kadeyam Manga Reddy, Hindu, aged about 31 years, residing at Plot No. 13, Sandeepini Nagar, Yendada, Near GITAM Engineering College, Visakhapatnam-530045.

Please take notice that the above named Plaintiff has instituted the above suit against you. You are hereby summoned to appear in the above Court in person or through an Advocate duly instructed and the matter stands posted to **29-12-2021 at 10.30 A.M.,** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

**Hg. Dt. 29-12-2021**

**Smt G. GEETA VARA LAKSHMI,**
Advocate,
Visakhapatnam.
**Ph.No. 9440275275.**

**IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**

**I.P. 13/2021**

Between :

Sri Vysyaraju Chandra Sekhar Raju ...Petitioner

And

Sri Merugu Chandra Sekhar and 23 others …Respondents

**NOTICE**

To,

**Respondents No. 10, 20, 22 & 23 :**

**R-10** :**Sri Suresh,** surname and father's name not known to the Petitioner, Hindu, aged 38 years, R/at H.B. Colony, Visakhapatnam-530022.

**R-20** :**Sri K. Venkateswara Reddy**, surname and father's name not known to the Petitioner, Hindu, aged about 58 years, R/at D.No.50-103-4, Srinivasa Nilayam, Seethammadhara, Beside State Bank of India, Visakhapatnam-530013.

**R-22** :**Sri Suri Jagga Rao,** father's name not known to the Petitioner, Hindu, aged about 52 years, R/at D.No.33-23-21/5, Allipuram, Beside Krishna Santoshi Rice Centre, Simhala Demudu Road, Visakhapatnam-530004.

**R-23** :**Sri Ippili Bhaskara Rao,** father's name not known to the Petitioner, Hindu, aged about 60 years, Retired A.E. Electrical Department, R/at Lawson's Bay Colony, Visakhapatnam-530017.

Please take notice that the above named petitioner has instituted the above I.P. against the respondents, for declaring the petitioner as insolvent and the matter stands posted to **29-12-2021** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **29-12-2021 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)

**SOMANCHI JAGANNADHAM,**
**RAMPRASAD MOHANTY**
Advocates,
Visakhapatnam.
**Cell: 9246658575, 9440458575**

**మహారాజశ్రీ విశాఖపట్నం 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో**

**I.A.362/2021 in O.S.640/2014**

**బిట్వీన్** :

శ్రీమతి కె.కనకరత్నం ...పిటిషనర్/వాది

**అండ్**

S.అప్పలకొండ (Died) & ఇతరులు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

**నోటీసు**

To,

**రెస్పాండెంటు నెం.8**

**శ్రీమతి కడమటి వెంకటలక్ష్మీ,** D/o. ముత్యాలు, W/o. సన్యాసి, శివారాజపేట నివాసం, S. కోట, విజయనగరం జిల్లా

**రెస్పాండెంటు నెం.11**

**శ్రీ సింగపురపు చంటి,** S/o.ముత్యాలు, నివాసం : డోర్ నెం.2-86, కళ్లేపల్లి రేగ లక్కవరపు కోట మండలం, విజయనగరం జిల్లా.

పై దావాలో సింగపురపు అప్పలకొండ వారసులుగా మిమ్మలని చేర్చమని వాది పై పిటిషన్‌లో దాఖలు చేయగా మీ యొక్క హాజరు కొరకు **తే.27-12-2021దిన** వాయిదా అయివున్నది. కనుక **తేది.27-12-2021న** మీరు స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని పై తెలిపిన కోర్టులో ఉదయం **10:30 ని॥లకు** హాజరై మీ యొక్క ఆక్షేపణలు మనవి చేసుకొనవలెను. లేనియెడల పై పిటిషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు తీర్మానించడమగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

**D.V.S.S.A.N. RAMALINGA RAJU**
Advocate
D.No.49-28-15, Madhura Nagar,
Visakhapatnam
**Cell No: 98480 15489.**

**IN THE HONOURABLE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**

**E.P 101 OF 2021 IN DISPUTE NO. 287 OF 2014**

**BETWEEN :-**

**M/s Margadarsi Chit Fund Private Limited,**
**Represented by its Branch Manager,**
**Sri K. Ramakrishna, ... DECREE HOLDER**

**AND:-**

**Sri Venkata Sai Engineering & Constructions,**
**And 4 Others, ... JUDGEMENT DEBTORS**

**To**

**3rd JUDGEMENT DEBTOR:-**

**Mr. Indukri Srihari, S/o Amaralingeswara Rao, Proprietor, Sairai Tele Services, M/s Sai Bhuvana Communications, Plot No.32, Sector-4, M.V.P. Colony, Visakhapatnam-530 017.**

**// NOTICE //**

**Under Order-21 Rule-22 of the Code of Civil Procedure**

Whereas the above named decree holder has made application to this Court for execution of decree in DISPUTE NO: 287 OF 2014 more than two years from the date of decree/award, You are therefore hereby called upon to appear on **22-12-2021** and show cause as to why decree should not be executed against you after elapse of more than two years after the date of decree and if you fail to appear and show cause, permission will be accorded to the above named decree holder to levy execution against you.

**HG:22-12-2021**

**P.MURALI GOPAL**
**Advocate**
**49-19-20, Lalithanagar,**
**Visakhapatnam-530016.**
**cell No: 9848320248**

**IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XIV ADDITIONAL METROPOLITAN MAGISTRARE AT BHEEMUNIPATNAM**

**O.S. 220 / 2020**

Between:

KarurVysya Bank, rep. by its Branch Manager, Madhurawada Branch … Plaintiff

And:

Smt N Kavitha and another … Defendants

**NOTICE**

To,

D 1: Smt N. Kavitha, W/o. Kadeyam Manga Reddy, Hindu, aged about 31 years, residing at Plot No. 13, Sandeepini Nagar, Yendada, Near GITAM Engineering College, Visakhapatnam-530045.

D 2: Mr. Kadeyam Manga Reddy, S/o. K. John Reddy, Hindu, aged about 32 years, residing at Plot No. 13, Sandeepini Nagar, Yendada, Near GITAM Engineering College, Visakhapatnam-530045.

Please take notice that the above named Plaintiff has instituted the above suit against you. You are hereby summoned to appear in the above Court in person or through an Advocate duly instructed and the matter stands posted to **30-12-2021 at 10.30 A.M.,** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

**Hg. Dt. 30-12-2021**

**Smt G. GEETA VARA LAKSHMI,**
Advocate,
Visakhapatnam
**Ph.No. 9440275275**

# విజయభాను

## సంపాదకీయం

### వణికిస్తున్న ఒమిక్రాన్

కోవిడ్ కొత్త రకం 'ఒమిక్రాన్' ప్రపంచ దేశాలను ఠారెత్తిస్తోంది. రెండేళ్ల క్రితం బయల్పడిన కోవిడ్-19 అతలాకుతలం చేయగా రెండవ ఉధృతిలో డెల్టా వేరియంట్ సృష్టించిన విలయం అంతా ఇంతా కాదు. ఆ ఉపద్రవం నుండి ప్రపంచం పూర్తిగా కోలుకోకమునుపే దక్షిణాఫ్రికాలో కొత్తగా కనుగొన్న బి.1.1.529 (ఒమిక్రాన్)తో కలకలం రేగింది. అసాధారణ మ్యుటేషన్ల కలయికగా ఒమిక్రాన్‌ను వైద్య పరిశోధకులు పేర్కొనడమే కాకుండా డెల్టా వేరియంట్ కంటే అత్యంత ప్రమాదకారి అని ప్రాథమికంగా నిర్ధారించారు. దక్షిణాఫ్రికాలో గుర్తించిన ఒమిక్రాన్ స్వల్ప సమయంలోనే ఐరోపా దేశాలకు వ్యాపించింది. జర్మనీ, బ్రిటన్, ఇజ్రాయెల్, బాట్స్‌వానా, హాంకాంగ్, ఆస్ట్రేలియాలలో ఒమిక్రాన్ కేసులు బయట పడ్డాయి. అప్రమత్తమైన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒమిక్రాన్‌ను ఆందోళనకర వేరియంట్‌గా ప్రకటించి అంతర్జాతీయ ప్రయాణాలపైన కఠిన ఆంక్షలు విధించాలని, వైరస్ కట్టడి చర్యలు చేపట్టాలని, వ్యాక్సినేషన్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించింది. ఆగేయాసియా దేశాలు మరింత అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేసింది. ఆలస్యంగా మేల్కొన్న భారత ప్రభుత్వం యథామామూలుగానే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచనలు చేస్తూ లేఖలు పంపించి చేతులు దులుపుకుంది. అంతర్జాతీయ విమానాల రాకపోకలపై ఇప్పటికైతే అచేతనావస్థలోనే ఉంది. ముంబయిలో ఒమిక్రాన్ కేసు నమోదైందన్న వార్త దేశాన్ని మరింత భయకంపితులను కావించింది.

కోవిడ్ రెండవ దశ ఉధృతికి మోడీ ప్రభుత్వ అలసత్వమే కారణమన్న వాస్తవం ప్రజలకు తెలిసిందే. వైరస్ ఆట ముగిసిందని స్వయాన అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటించి ముందస్తు సన్నద్ధతకు గండి కొట్టారు. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం యావజ్జీవాలు కుంగుతాయి. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతి రోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. అనాలోచిత లాక్‌డౌన్లతో లక్షలాది వలస కూలీలు, పేదలు అన్నమో రామచంద్రా అని విలపించారు. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించే విషయంలో కేంద్రం భీష్మించగా సాక్షాత్తు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ తన ప్రత్యేక నిధులను కాకుండా రాష్ట్రాలు తమకు కేటాయించిన విపత్తు సహాయ నిధి నుండి బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వమంది. ఒక్క పరిహారం విషయంలోనే కాదు. వైద్య సదుపాయాలకు సైతం రాష్ట్రాలకు కేంద్రం నిధులిచ్చింది లేదు. వైరస్ కట్టడి, సహాయ చర్యలు తీసుకోవాలని ఉచిత సలహా ఇచ్చిందంతే. ఇప్పుడు ఒమిక్రాన్ రూపంలో మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో సైతం కేంద్రం ప్రేక్షక పాత్ర వహించడం బాధ్యతా రాహిత్యం.

ఇప్పటికైతే ఒమిక్రాన్ వ్యాప్తి వేగం, అది కలిగించే తీవ్ర ఆరోగ్య లక్షణాలపై పరిశోధనాత్మకంగా నిర్ధారణ కానప్పటికీ గతంలో ఎదురైన పరిణామాల రీత్యా ముందస్తు సన్నద్ధతకు కేంద్ర ప్రభుత్వం వేగంగా కదలాల్సిన అవసరం ఉంది. అటువంటి చిత్తశుద్ధి మోడీ సర్కారులో లోపించింది. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. ప్రజల తలసరి ఆహార వినియోగం ఏడేళ్ల బిజెపి జమానాలో ఏకంగా తొమ్మిది శాతం తగ్గిపోయిందని ఎన్‌ఎస్‌ఎస్ సర్వే బట్టబయలు చేసింది. కరోనా వేరియంట్లను ఎదుర్కోవాలంటే ప్రజల్లో రోగ నిరోధక శక్తి ఉండాలి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచన. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ ఒమిక్రాన్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. ఇక వ్యాక్సిన్‌కు ఇంతవరకూ నోచుకోని వారి పరిస్థితి ఏమిటి? వ్యాక్సినేషన్ మొదలై 11 నెలలు గడిచినా మూడవ వంతు జనానికి పూర్తి స్థాయిలో టీకాలు అందలేదు. ఈ వైఫల్యం ముమ్మాటికీ కేంద్రానిదే. తతిమ్మా రాష్ట్రాలు ఒమిక్రాన్, మూడవ దశపై వేగంగా అప్రమత్తవుతుండగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంకా సమీక్షలకే పరిమితమైంది. మరి కార్యాచరణ ఎప్పుడు? రెండవ దశ ఎ.పి లో ఎంతగా భయోత్పాతం కలిగించిందో చూశాం. ఒమిక్రాన్ కట్టడిపై రాష్ట్రం యుద్ధ ప్రాతిపదికన అప్రమత్తం కావాలి. నిధులు, వైద్య సహాయ సహకారాలపై కేంద్రాన్ని నిగ్గదీసి నిలదీసి సాధించాలి.



అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకొని, అనంతరం సూర శ్రీనివాస్ స్వగృహంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న చండీయాగ హోమం పూర్ణాహుతికి విచ్చేసిన విశాఖ శ్రీ శారద పీఠం వ్యవస్థాపకులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి వారిని దర్శించుకొని ఆశీసులు పొందిన కేంద్ర మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు డా.కిల్లి కృపారాణి దంపతులు

## షిరిడీ సాయిబాబా మందిర పునర్నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కె.కె రాజు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ 42వార్డు నందగిరి నగర్లో శ్రీ శిరిడీ సాయిబాబా మందిరం పునర్నిర్మాణం కొరకు శంకుస్థాపన జరిగింది.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు మరియు 42, 43 వార్డుల కార్పొరేటర్లు ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావు, పి.ఉషశ్రీ,42వార్డు అధ్యక్షులు షైక్ జుబేర్, గంగా బాయి ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## డర్టీ ఫెలో చిత్ర షూటింగ్ ప్రారంభించిన కె కె రాజు



మురళీనగర్ (విజయభాను న్యూస్) : జి.శాంతి బాబు నిర్మాతగా , ఆడారి మూర్తిసాయి దర్శకుడిగా దర్టీ ఫెలో పేరుతో రూపొందుతున్న చిత్రం యొక్క షూటింగ్ సోమవారం విశాఖలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం 49 వ వార్డు వైభవ్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త మరియు నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు చేతులమీదుగా క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత, దర్శకుడి తో పాటు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ చైర్మన్ సతీష్ కుమార్, మల్ల సురేంద్ర, బుద్ధ రాజు శివాజీ, ఐ. రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు బీచ్ శాండ్ తవ్వే అనుమతి లేదు

న్యూఢిల్లీ( విజయభాను న్యూస్) : బీచ్ శాండ్ ఖనిజాల తవ్వకాలకు కేవలం ప్రభుత్వ కంపెనీలు, ప్రభుత్వ అధీనంలోని కార్పొరేషన్లను మాత్రమే అనుమతిస్తున్నట్లు కేంద్ర గనుల శాఖ మంత్రి ప్రల్హాద్ జోషి వెల్లడించారు. రాజ్యసభలో సోమవారం విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ 2019లో గనుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ద్వారా బీచ్ శాండ్ మినరల్స్‌లో మోనోజైట్ థ్రెషోల్డ్ వాల్యూను 0.75% నుంచి 0.000%కు మార్పు చేసినట్లు తెలిపారు. ఫలితంగా ఈ థ్రెషోల్డ్ వాల్యూకు పైబడిన బీచ్ శాండ్ మినరల్ తవ్వకాలకు కేవలం ప్రభుత్వ సంస్థలకు మాత్రమే అనుమతించినట్లు తెలిపారు. ఇల్మెనైట్, మోనోజైట్, రుటైల్, సిలిమనైట్, గార్నెట్, జిర్కాన్ వంటి భార ఖనిజాల అన్వేషణ కోసం జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్‌లోని పూడిమడక నుంచి ఒడిషాలోని పారాదీప్ వరకు 806 కిలోమీటర్ల మేర సముద్ర తీరాన్ని గుర్తించినట్లు మంత్రి తెలిపారు. దీనికి సంబంధించి పరిశీలన, అన్వేషణ కొనసాగుతున్నందున నిక్షిప్తమైన ఖనిజాల విలువను అంచనా వేయలేదని చెప్పారు.

## డ్రైనేజీ గెడ్డ రక్షణ గోడ నిర్మాణ పనులను పరిశీలించిన కె.కె రాజు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వార్డు రైల్వే న్యూ కోలని ఏం.ఆర్ లాడ్జి వెనుకాల జరుగుతున్న డ్రైనేజీ గెడ్డ రక్షణ గోడ నిర్మాణ పనులను పరిశీలించిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు. రక్షణ గోడ నిర్మాణంలో నాణ్యత పాటించాలని జీ వి ఏం సీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 42వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావు, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,42వార్డు అధ్యక్షులు షేఖ్ జుబేర్,జోన్-5 EE శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : ఏకాదశి రా.1.09; అశ్విని పూర్తి (24-0) వ.రా.2.24 ల 4.07

a **మేషం** : ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. పారిశ్రామిక రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** :పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. c **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. ఆధ్యాత్మిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగస్తులు పై అధికారులను మెప్పిస్తారు. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అను కూలిస్తాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరు ద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. j **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి.

## గీత చదువుదాం.. రాత మార్చుదాం

**- ధర్మం కోసం నిలబడడమే గీతా సారాంశం - చిన్నతనం నుంచే గీతాపఠనం చేయించాలి**

**- డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్**



నరసన్నపేట (విజయభాను న్యూస్): నిత్యం భగవద్గీతను అధ్యయనం చేయడం ద్వారా జీవితాన్ని అందంగా తీర్చిదిద్దుకుందామని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఓం పరంపర పేరుతో గీతా భోధకురాలుగా ఉన్న శిమ్మ శైలజ గీత జయంతి సందర్భంగా డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ను కలిసి భగవద్గీత గ్రంథాన్ని అందజేశారు. ఆమె మబుగాం గ్రామ నివాసి, ధర్మాన అప్పారావు కుమార్తె. ఆమె ప్రవాసాంధ్రులకు భగవద్గీతా బోధన చేస్తుంటారు. మంగళవారం గీత జయంతి కావడంతో ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ కురుక్షేత్రంలో అర్జునుడు బంధువర్గాన్ని సంహరించడానికి సంశయించాడని, ఆ సందర్భంలో శ్రీకృష్ణుడు అతనికి తత్వోపదేశం చేశాడని, ధర్మం కోసం నిలబడటమే భగవద్గీత సారాంశం అని అన్నారు. భగవద్గీత మానవాళికి మార్గదర్శకమని, సాక్షాత్తూ భగవంతుని ముఖత వెలువడిన అమూల్యమైన గ్రంథమని చెప్పారు. సమాజంలో ఉత్తమ విలువలతో ఎలా మెలగాలో దీని పఠనంతో బోధపడుతుందన్నారు. పిల్లలకు చిన్నప్పటినుంచే దీనిని చదివించడం వల్ల భవిష్యతకు మార్గదర్శకంగా ఉంటుందని కృష్ణదాస్ వివరించారు.

## ఓటీఎస్ పై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

**-సచివాలయ సిబ్బందికి డిప్యూటీ సీఎం కృష్ణదాస్ ఆదేశం**



నరసన్నపేట రూరల్/తెలగవలస (విజయభాను న్యూస్) : జగనన్న సంపూర్ణ గృహహక్కులో భాగంగా ప్రభుత్వం అమలుచేస్తున్న వన్ టైం సెటిల్ మెంట్ పథకం (ఓటీఎస్)పై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచాన్ని తిప్పికొట్టాలని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. ఆయన సోమవారం నరసన్నపేట మండలం తెలగవలస పంచాయతీలో సచివాల యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలోని రికార్డులను తనిఖీచేశారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరుని తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ ఓటీఎస్ ని శతశాతం విజయవంతం చేయగలిగేందుకు సచివాలయ సిబ్బంది కృషి ఎంతో కీలకమని అన్నారు. ఓటీఎస్ ద్వారా సంపూర్ణ గృహహక్కు. పొందేందుకు ప్రజలు ఉత్సాహంతో ముందుకు వస్తుంటే దీనిపై టీడీపీ నాయకులు అనవసరమైన రాద్ధాంతాన్ని సృష్టిస్తూ ప్రజల్ని ఆయోమయంలోకి నెట్టేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ వీరి దుష్ప్రచాన్ని ఎదుర్కొని ఓటీఎస్ విజయవంతం కావడానికి తోడ్పడాలన్నారు. శాశ్వత గృహహక్కు అంటే కుటుంబానికి ఎంతో భరోసా అని తెలిపారు. అధికారంలో ఉన్నంతకాలం రాష్ట్ర ప్రజల్ని ఎన్నో రకాలుగా దోపిడీ చేసిన టీడీపీ నాయకులు అధికారానికి దూరమైన తర్వాత ఇప్పటి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న మంచి పనులకు అడ్డుతగలడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. సచివాలయ సిబ్బంది మరింత బాధ్యతగా పనిచేసి ఓటీఎస్ని విజయవంతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో మన జిల్లా ఈ పథకంలో నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ తో పాటు ఎంపిపి ఆరంగి మురళీధర్, పొందర, కూరాకుల కార్పొరేషన్ ప్రతినిధి రాజాపు అప్పన్న, బొబ్బాది ఈశ్వరరావు, తెలగవలస ఎంపీటీసీ కింతలి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న డ్వాక్రా బజార్ వైజాగ్ 2021 ఏలియన్ వరల్డ్ అండ్ ఫన్ ఎగ్జిబిషన్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో డ్వాక్రా బజార్ వైజాగ్ 2021 ఏలియన్ వరల్డ్ అండ్ ఫన్ ఎగ్జిబిషన్ పేరుతో మెగా ఎగ్జిబిషన్ ప్రారంభం కానుంది. 151వ డ్వాక్రా బజార్ ఎగ్జిబిషన్ కు సంబంధించిన వివరాలను నిర్వాహకులు దేవకీ, మహేష్ మీడియాకి వెల్లడించారు. నగరంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మహా విశాఖ ప్రజలకు ఎగ్జిబిషన్ ఒక మధురానుభూతి కలిగించే విధంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీన ఎగ్జిబిషన్ ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రారంభమైన నాటి నుండి వంద రోజుల పాటు ఎగ్జిబిషన్ జరుగుతుందన్నారు. ఏయూ హై స్కూల్ గ్రౌండ్ లో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఎగ్జిబిషన్ లో క్రాఫ్ట్ మేళా, రియల్ ఎస్టేట్, ప్లాంట్స్ ఎక్స్పో, హబ్, కేక్ షో, పెట్ట షోలు ఉంటాయని చెప్పారు. వాటితో పాటు పిల్లలు, అన్ని వర్గాల వారి వినోదానికై ఏలియన్ వరల్డ్, జెయింట్ వీల్ తదితర ఆటల పరిక రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఎవరైనా ఎగ్జిబిషన్లు స్టాల్స్ ఏర్పాటు చేసుకునేందుకు 88 86 66 64 84, 95 73 63 98 97 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించాలని దేవకీ, మహేష్ లు కోరారు. రియల్ ఎస్టేట్ సంస్థలు ఇతర వ్యాపార సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా సుమారు పది వేల మంది స్థానికులకు నెల రోజుల పాటు ఉపాది కల్పిస్తున్నామన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో నర్సరీ ఎక్స్పో, ఆర్గానిక్ మేళా నిర్వహిస్తున్నట్లు సన్ గ్రీన్ శృతి తెలిపారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన వావ్ ఆర్గానిక్ తత్వ ప్రొడకట్స్ కూడా ప్రమోట్ చేస్తూ అమ్మకాలు జరుగుతాయని చెప్పారు. భారీ ఎత్తున నర్సరీ ఎక్స్ పో నిర్వహిస్తున్నామని అనేక రకాల మొక్కలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఎన్నో అందమైన పుష్ప జాతులకు చెందిన మొక్కలతో పాటు బోన్సాయ్ మొక్కలు ఇతర అలంకరణ మొక్కలతో పాటు కాయగూరలు ఇలా అనేక రకాల మొక్కలు ప్రదర్శనలో ఉంటాయని అన్ని రకాల వ్యాపారస్తులకు చక్కని వేదిక అని శృతి తెలిపారు.

# సేవకు నిదర్శనం.. సర్పంచ్ చింతకాయలుకు డాక్టరేట్

## చింతకాలయ అభినందన సభలో పరవాడ ఎంపీపీ, జడ్పీటీసీ పైలా



పరవాడ (విజయభాను న్యూస్) : సేవకు నిదర్శనం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలుకు డాక్టరేట్ వరించింది అని పరవాడ ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ మరియు పరవాడ జడ్పిటిసి పియస్ రాజు అన్నారు.ముత్యాలమ్మ పాలెం గ్రామంలో సోషల్ సర్వీస్ కేటగిరీలో భాగంగా ముత్యాలమ్మపాలెం గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు దంపతులకు గ్లోబల్ పీస్ హ్యూమన్ యూనివర్సిటీ చెన్నెట్కు వారు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసి గౌరవించిన సందర్భంగా గ్రామంలో కోప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న ఆధ్వర్యంలో సోమవారం అభినందనసభను ఏర్పాటుచేసి ముత్యాలు దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి పరవాడ ఎంపీపి పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్ ,జెడ్పీటీసి పియస్ రాజు,పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ముఖ్య అతిధులుగా విచ్చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవకు నిదర్శనంగానే సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలుకు డాక్టరేట్ వరించింది అని అన్నారు.ముత్యాలు ప్రతిక్షణం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి అని,సేవా కార్యక్రమాలలో భాగంగా డాక్టరేట్ పొంది మత్స్యకారులకు మరింత గౌరవాన్ని తీసుకువచ్చారని, డాక్టరేట్ పొందిన ముత్యాలు దంపతులు మరింత భాధ్యతతో మరెన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ భవిష్యత్తులో మరింత మంచి స్థానంలో ఉండాలని అకాక్షించారు. అనంతరము చింతకాయల ముత్యాలు దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరము సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు మాట్లడుతూ పరవాడ మాజీ శాసన సభ్యులు పైల అప్పలనాయుడు (నాయుడుబాబు) మాగురువుఅని అన్నారు. తిక్కవానిపాలెం బ్రిడి అయన హయంలోనే జరిగింది అన్నారు. ముత్యాలమ్మపాలెం అభివృద్ధికి బీజం వేసింది స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే నాయుడుబాబు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో...

నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, తిక్కవానిపాలెం సర్పంచ్ చేపలమసేను,తంతడి సర్పంచ్ మురళి,పూడిమడక సర్పంచ్ వెంకటరమణ, వాడచీపురుపల్లి ఎంపీటీసి బూస అప్పలరాజు,మాజీ ఎంపీటీసి అమ్మోరు,మాజీ కోపరేటివ్ బాంకు డైరక్టర్ సూరాడ ముత్యాలరావు,పంచాయతీ కార్యదర్శి సోమునాయుడు,ముత్యాలు అభిమానులు, నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తధితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య సిబ్బందిని పెంచాలి : సిఐటియు




భీమునిపట్నం (విజయ భాను న్యూస్) : జివిఎంసి భీమిలి జోనల్ లో శానిటేషన్ సిబ్బందిని పెంచి కార్మికుల పని భారాన్ని తగ్గించాలని బకాయిపడ్డ వేతనాలు సేఫ్టీ పరికరాలు తక్షణమే ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో భీమిలి జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ భీమిలి జోనల్ పరిధిలో దాదాపుగా మూడు వందల మంది కార్మికులు పని చేయవలసి ఉండగా కేవలం 120 మంది తో పని చేయించడం వలన కార్మికులపై పని భారం పెరిగింది మరొక పక్క సేఫ్టీ పరికరాలు ఇవ్వక పోవడం వలన కార్మికులు అనారోగ్యాలకు గురి అవుతున్నారని పొడి చెత్త తడి చెత్త వేరు చేయాలని అధికారులు కార్మికులపై ఒత్తిడి తీసుకురావటం సరి కాదని పారిశుద్ధ్య సిబ్బందిని పెంచాలని సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని డంపింగ్ యాడ్ లో పనిచేసిన కార్మికులకు బకాయి పడ్డ పది నెలల వేతనం ఇవ్వాలని కార్మికుల వేతనం నుండి కటింగ్ చేసిన పీఎఫ్ సొమ్ము కార్మికుల అకౌంట్లో పడినట్టు చర్యలు తీసుకోవాలని పైన తెలిపిన డిమాండ్ లను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల సమ్మెలోకి వెళ్ళవలసి ఉంటుందని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు రవ్వ నర్సింగ్ రావు సురేష్ సన్నీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ ట్రయిల్ రన్నింగ్ అసోసియేషన్ నిర్వహించిన

## తొలి అల్ట్రా ట్రయల్ రన్ లో పాల్గొన్న 150 మందికి పైగా రన్నర్లు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :విశాఖ ట్రయిల్ రన్నింగ్ అసోసియేషన్ నిర్వహించిన తెలుగు రాష్ట్రాల తొలి అల్ట్రా ట్రయల్ రన్ లో పాల్గొనేందుకు పాడేరు లోని వంజంగి శిఖరం వద్ద 150 మందికి పైగా రన్నర్లు మరియు వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఏజెన్సీ ప్రాంతంలోని సహజ సౌందర్యం మరియు పర్యాటక ఆకర్షణలను ప్రదర్శించడం మరియు నగరవాసులను ప్రకృతికి దగ్గరగా తీసుకురావడం కూడా దీని లక్ష్యం. రాజస్థాన్, జమ్మూ, కాశ్మీర్ వాసులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మూడు విభాగాలుగా నిర్వహించారు. ఫ్లాగ షిప్ ఈవెంట్ - 50 కి.మీ, హిల్ ఛాలెంజ్ -25 కి.మీ మరియు వంజంగి కాంక్వెస్ట్- 10 కి.మీ ఎత్తులో 2200మీ. 11 డిసెంబర్ 12న బిబ్ డిస్ట్రిబ్యూషన్ మరియు ప్రీ-రేస్ బ్రీఫింగ్ మరియు డిన్నర్ జరిగింది. పూర్తిగా టీకాలు వేసిన రన్నర్లు మాత్రమే పాల్గొనడానికి అనుమతించబడ్డారు. ప్రతి రన్నర్ కు అధిక నాణ్యత గల డ్రై-ఫిట్ టీ-షర్టు అందించడం జరిగింది. ఉదయం 5 గంటలకు రన్ ఫ్లాగ్ చేయబడింది ఇంటర్నేషనల్ ట్రైల్ రన్నింగ్ అసోసియేషన్ నుండి రెండు పాయింట్లను సంపాదించడానికి మరియు అల్ట్రా-ట్రైల్ డు మోంట్- బ్లాంక్ అర్హత సాధించడానికి చర్చలు జరిపారు. పురుషుల విభాగంలో సుమన్ కుమార్, దేవదత్, సుదీప్తో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మహిళల్లో కీర్తి, ఆదిత్య దేవి విజేతలుగా నిలిచారు. విజేతలకు ఆకర్షణీయమైన ట్రోఫీలు, గిఫ్ట్ హ్యాంపర్లు, డిస్కౌంట్ కూపన్లు అందజేశారు.

25 మంది అంకితభావంతో కూడిన వాలంటీర్ల బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో సహకరించింది. ఈ కార్యక్రమంలో యోగేష్, అధ్యక్షులు, విశాఖ ట్రయిల్ రన్నింగ్ అసోసియేషన్ మరియు కోశాధికారి మేజర్ రవి కిరణ్ (రిటైర్డ్) పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# అర్హతే ప్రమాణంగా ప్రజా సంక్షేమ పథకాలు

- ఓటిఎస్ విధానంపై తప్పుడు మాటలు నమ్మొద్దు
- ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు
- సాఫీగా సాగిన దేవరాపల్లి మండల సర్వసభ్య సమావేశం






దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : అర్హతే ప్రమాణంగా రాష్ట్రంలో కుల మత రాజకీయాలకు అతీతంగా ప్రతి లబ్ధిదారులకు ప్రజా సంక్షేమ పథకాలు అందేలా పాలన సాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బూడి ముత్యాల నాయుడు అన్నారు. స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే బూడి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి జగనన్న నవరత్నాలు ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో సొమ్ము జమ కావడం సువర్ణ అధ్యయనానికి ఇదే నిదర్శనమన్నారు. 1983 నుంచి రాష్ట్రంలో అనేకమంది ముఖ్యమంత్రులుగా పని చేశారని వారి హయాంలో గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులకు నేడు సీఎం జగన్ మోహన్ రెడ్డి సర్వ హక్కులు కల్పిస్తున్నారని అన్నారు. దీనిపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. లబ్ధిదారుల అప్పును రద్దు చేసి పది వేల రూపాయలతో లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేస్తామంటే గగ్గోలు పెడుతున్న చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో నిద్రపోయారా అని ప్రశ్నించారు. ఓ టి ఎస్ పై ప్రజలకు ముందు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఓ టి ఎస్ బలవంతపు వసూళ్లు కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు దీనిపై అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండల అభివృద్ధిలో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి ల మధ్య సమన్వయం అవసరమన్నారు. ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు త్వరితగతిన స్పందించాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు పరిచయం అనంతరం వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. అంతకు ముందు ఇటీవల మరణించిన మాజీ సీఎం రోశయ్య, సిడిఎస్ జనరల్ బిపిన్ రావత్ లకు నివాళులు అర్పిస్తూ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కర్రి సత్యం, తహసీల్దార్ జె.రమేష్ బాబు, ఎంపీడీవో సి హెచ్ సుబ్బలక్ష్మి, ఎస్ఐ పి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

### నీలం రాజశేఖర రెడ్డి గొప్ప నిబద్ధత గల నేత - సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి !

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : తొలితరం కమ్యూనిస్టు నాయకులు దివంగత కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి నిబద్ధత గల గొప్ప సైద్ధాంతిక నాయకుడని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం ఉదయం అల్లిపురం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన నీలం రాజశేఖర రెడ్డి గారి 27 వ వర్ధంతి సందర్భంగా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ నాయకుడైన పూర్వ భారత రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి గారి సోదరుడు రాజశేఖర రెడ్డి వామపక్ష బావాలు కలిగి అనంతపురం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ఎనలేని కృషి చేశారని రాష్ట్ర, జాతీయ నాయకుడుగా పార్టీ సైద్ధాంతిక రంగంలో కృషి చేసి కార్యకర్తలను గుర్తించి ఎంపిక చేసి నాయకులుగా తయారు చేసేవారని కొనియాడారు.వీరి అన్న సంజీవరెడ్డి గారు తప్ప వీరి బావగారైన తరిమల నాగిరెడ్డి గారితో సహా మొత్తం కుటుంబమంతా కమ్యూనిస్టు పార్టీలో ఉండేవారని చంద్ర రాజేశ్వరరావు జాతీయ ప్రధాన కార్యదర్శిగా నీలం రాజశేఖర రెడ్డి గారు జాతీయ కార్యదర్శి గా ఉన్న కాలంలో హర్యానా రాష్ట్రం ఢిల్లీ సరిహద్దుల్లో ఇస్సార్ లో రెండు ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత శిక్షణా తరగతులు పాఠశాల నిర్మించారని నేటికి అక్కడ విద్యార్థి యువజన రంగానికి చెందిన వారికి రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి సహాయ కార్యదర్సులు ఎం పైడిరాజు, ఎస్ కె రెహమాన్, ఎ విమల, జి రాంబాబు, పి చంద్రశేఖర్, సుబ్బరాజు, కాసులరెడ్డి, నాగభూషణం, నల్లయ్య, అన్వేషి, శ్రీను పాల్గొన్నారు.

# తమ సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగ, ఉద్యోగులు ర్యాలీ




ర్యాలీ చేస్తున్న ఉద్యోగులు

నర్సీపట్నం (విజయభాను న్యూస్) : ఏపిజెఎసి అమరావతి జెఎసి పిలుపుమేరకు వివిధ దశలలో నిరసనలో భాగంగా...

సోమవారం ఉద్యోగులు నర్సీపట్నంలో ర్యాలీ, నిరసన సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా నర్సీపట్నం తాలుకా జెఎసి అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంటనే పిఆర్సి ప్రకటించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని, మొత్తం 71 డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. వాటిని పరిష్కరించే వరకూ వివిధ రూపాలలో నిరసనలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ యాళ్ల కృష్ణ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్.రాంబాబు, జాయింట్ సెక్రటరీ కెవి.రమణ, వైస్ ప్రెసిడెంట్ ఉలబాల శ్రీను, సత్యవతి, టీచర్స్ యూనియన్ ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.ప్రకాశరావు, ఊడి అప్పారావు, రిటైర్డు ఉద్యోగుల నాయకులు వి.గజ్జాలమ్మ, కెవి.సుబ్బారావు, ఇతర ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రవాణా సంఘ నాయకులు నారాయణ, జెఎసిలో ఉన్న ఇతన అన్ని ఉద్యోగ సంఘాలు పాల్గొన్నారు.

# ముగిసిన హెచ్పిసిఎల్ సొసైటీ నామినేషన్ ప్రక్రియ



ములగాడ (విజయభాను న్యూస్) : హెచ్పిసిఎల్ విశాఖ రిఫైనరీ సంస్థ హెచ్పిసి సిఎల్సిఎల్ ఎన్నికల నామినేషన్ పక్రియ సోమవారం తో ముగిసింది. ఈనెల 20వ తేదీన యారాడ పార్క్ క్వార్టర్స్ సొసైటీ ఆఫీసు వద్ద ఈ ఎన్నికలు జరుగునున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ల దరఖాస్తులను ఎన్నికల అధికారికి సమర్పించారు.

ఈ ఎన్నికల్లో సొసైటీ సేవ్ టీం అనే ప్యానల్ పై ఒక వర్గం, ధనంజయ ఫ్యానల్ పేరుతో మరో వర్గంతో పాటు ఇద్దరూ ఇండిపెండెంట్లు నామినేషన్ వేయడం జరిగింది. కోపరేటివ్ అధికారులు సిఎస్ఆర్ ఎం.రమేష్ బాబు సమక్షంలో (డి.ర్) పి. దుర్గాప్రసాద్, త్రినాద్, ఆధ్వర్యంలో జరగనున్నాయి. సొసైటీ సేవ్ టీం అనే ప్యానెల్ పై ఆర్. సాయి బాబా, ఎన్.వి.రమణ, వై.అప్పలరాజు, సి.హెచ్. శ్రీనివాస రావు,ఎన్. పైడ్రాజు, జి.పి.ఆర్.విటల్, వై.ఎ.భాస్కర రావు,(భాను), వి.తాతారావు, బి.చిన్నారావు, మరో ప్యానల్ పై ధనంజీ రావు, జి. బా పినాయుడు, పి.అప్పారావు, ఎన్.అప్పలరాజు, ఎస్. శ్రీనివాసరావు, సి.హెచ్ అప్పలరాజు, ఎన్. రాజు, అంకారావు, ఎస్.రామకృష్ణ, డైరెక్టర్స్ గా పోటీ చేస్తున్నారు.

# గిరి విజ్ఞాన సంబరాలు

## పాల్గొన్న పినకోట, పెదకోట సర్పంచ్ లు యస్.గణేష్, యస్.అన్నపూర్ణ దేవి





అనంతగిరి (విజయభాను న్యూస్) : ప్రాజెక్ట్ అధికారి వారు మరియు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఐటీడీఏ పాడేరు వారి అదేశముల మేరకు, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల చిలకలగెడ్డ లో స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో 'గిరి విజ్ఞాన సంబ రాలు' విజయవంతంగా నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధు లుగా దీసరి. గంగరాజు, జడ్పీటీసీ అనంతగి టి. మితుల ఎంపీటీసీ మరియు స్థానిక సర్పంచ్ అయిన జన్ని. అప్పారావు పాల్గోన్నారు, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్, దాశరధి మరియు సీనియర్ ఉపాధ్యాయులు అయిన గుజ్జేలి. కొండబాబు, కే.వి. ఎస్.ఎస్.రామరాజు, వి.అప్పలనాయుడు, బి.అమ్మరావు, కె.రవికుమార్, శాంతి కుమారి కె.బుద్దు, బి.కృష్ణ, ఎస్. రాజ్ కుమార్ కె.ప్రదీప్, శ్రీమతి కె.లక్మి మరియు ఇతర ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమాలుకు 23 పాఠశాలల నుండి ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు. సుమారు 28 రకముల సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలో ఉంచారు. ప్రాజెక్ట్ ను సందర్శించిన అతిధులు, సందర్శకులు సంతృప్తి వ్యక్తపరచి చిన్నారులకు అభివందనలు తెలియపరచిరి. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన సైన్స్ ప్రాజె క్టులు చూపరు లను విశేషంగాఆకట్టుకున్నాయి. కార్యక్రమం మొత్తం విజయ వంతంగా నిర్వహించదమైనది,







# ఘనంగా పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకలు



దేవరాపల్లి, (విజయభాను న్యూస్ ) : మండల పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్మస్ వేడుకలు కాశీపురం సీయోను ప్రార్ధన మందిరంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత రెవరెండ్ సాల్మన్ రాజు వహించారు.క్రిస్మస్ సందేశాన్ని పాస్టర్ విజయ్ రాజ్ (హైదరాబాద్) క్రిస్మస్ సందేశాన్ని అందించారు. ప్రైమ్ మినిస్టర్ మైనారిటీ న్యూ 15 పాయింట్స్ ప్రోగ్రాం విశాఖ జిల్లా కమిటీ సభ్యులు బిషప్ జి.టైటస్ గ్రీటింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దైవజనులు పాల్గొన్నారు. మండలంలో ఉన్న ప్రతి దైవజనుని కి క్రిస్మస్ బహుమతిగా నూతన వస్త్రాలు బహూ కరించారు. ఈ సందర్భంగా ప్రపంచానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ప్రతి క్రైస్తవుడు ప్రతి దైవజనులు భారతదేశం క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్ దేవ్ కుమార్, పాస్టర్ రాజారావు, తిమోతి, లాజరస్, బి. సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటియస్ పథకం

# నిరుపేదలు పాలిట గొప్పవరం

### ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల



పరవాడ (విజయభాను న్యూస్) : ఓటియస్ పథకం నిరుపేదలు పాలిట గొప్పవరం అని ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు అన్నారు. సోమవారం అయన సచివాలయంలో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం (ఓ.టి.ఎస్) నిమిత్తము 10వేల రూపాయలు చెల్లించిన వారికి గృహ హక్కు పొందిన లబ్ధిదారులకు హక్కు పత్రా లను,రుణ చెల్లింపు పత్రాలను అందచేశారు. అనంతరం ఓ.టి.ఎస్ పథకం గురించి లబ్దిదారులకు అవగాహన కల్పించి పథకం అమలు వేగవంతం చేయాలని సూచించారు. కేవలం10వేల రూపాయలు చెల్లించడం వలన అప్పటివరకు ఎంత రుణం వున్నా అది మాఫీ అవుతుందని,కేవలం ఒక్క రూపాయి ఫీజు తో మీ ఇంటి యొక్క హక్కుపత్రాన్ని రిజిస్ట్రేషన్ దస్తావేజు తో ప్రభుత్వం అందిస్తున్నందున ఈ సదావకాశాన్ని లబ్దిదారులు అందరూ సద్వి నియోగం చేసుకోవాలానీ కోరారు.

ఈ కార్యక్రమంలో...

తిక్కవానిపాలెం సర్పంచ్ చేపలు మసేను, పంచాయితీ కార్యదర్శి సోము నాయుడు, కోఅప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి సంఘీభావం



గాజువాక (విజయభాను న్యూస్) : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద 305 వ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్ష కు ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి విచ్చేసి తన సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో కన్వీనర్ గంధం వెంకట్రావు అధ్యక్షులుగా ఉన్న ఈ సమావేశంలో విశాఖ ఉక్కు పరిరక్షణా పోరాట కమిటీ ప్రతినిధులు మంత్రి రాజశేఖర్, డి ఆదినారాయణ, వరసాల శ్రీనివాస్, వై మస్తానప్ప, వి. ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం విశాఖ ఉక్కు ఉద్యమం అని వారన్నారు. ఈ ఉద్యమాన్ని జాతీయ ఉద్యమంగా మలచడానికి కేంద్ర కార్మిక సంఘాలు కృషి చేయాలని వారు అభ్యర్థించారు. ఇంటక్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి మాట్లాడుతూ ఐక్య పోరాట నిర్వహిస్తున్న విశాఖ ఉక్కు కార్మిక వర్గాన్ని ఆయన కొనియాడారు. ఈ ఉద్యమంపై కేంద్ర కార్మిక సంఘాలు త్వరలోనే ఒక కార్యాచరణను రూపొందించి వివరిస్తామని ఆయన అన్నారు. ఈ సమస్యపై ప్రధాన మంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లడానికి నా ప్రయత్నాలను కొనసాగిస్తున్నానని వివరించారు. ఐక్య ఉద్యమాలు విజయం సాధిస్తాయని అనడానికి రైతుల పోరాటం ఒక నిత్య నిదర్శనమని ఆయన అన్నారు. మీ పోరాటం వెనుక కేంద్ర కార్మిక సంఘాలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు మురళి రాజు, సంపూర్ణం, నీరుకొండ రామచంద్ర రావు, బిఎంకె నాయక్, జిల్లా ఇంటక్ నాయకులు నాగభూషణం తదితరులతోపాటు ఐఎన్టియుసి వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఏయస్డబ్ల్యూఓ

# కొండలరావు మృతి

### తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన నర్సీపట్నం ఏఎస్ డబ్ల్యూ ఓ.బాబురావు, డివిజన్లోని వసతి గృహ సంక్షేమ అధికారులు



విశాఖపట్నం జిల్లా (నర్సీ పట్నం) (విజయభాను న్యూస్) : సుదీర్ఘకాలం పాటు సాంఘిక సంక్షేమ శాఖలో వార్డెన్ గా జాయిన్ అయ్యి నర్సీపట్నం లోనే ఏ ఎస్ డబ్ల్యూ గా రిటైర్ అయిన ఘనత కొండల్రావు కే దక్కుతుంది. సుమారు 35 సంవత్సరాల పాటు తన సేవలను సాంఘిక సంక్షేమ శాఖ లో అందించారు. నర్సీ పట్నంలో వార్డెన్ కొండలరావు అనే పేరుతో గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్న చాలా మంది అతని ఈ సమయంలోనే పదోన్నతులు పొందిన వారని చెప్పవచ్చును. అతను మృతికి సాంఘిక సంక్షేమ శాఖ నర్సీపట్నం ఏ ఎస్ డబ్ల్యూ ఓ తీవ్ర సంతాపం ప్రకటించినట్లు అడిదెల బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన వంట నెంబర్ టు హాస్టల్ వార్డెన్ రామసత్యనారాయణ (రాము) ఉన్నారు.

# స్కాన్ 2 బై' ను ఆవిష్కరించిన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : దేశీయంగా వృద్ధి చెందిన ఫ్లిప్ కార్ట్ గ్రూపునకు చెందిన డిజిటల్ బి2బి మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్, కిరాణా వ్యాపారులు, రిటైలర్లకు అత్యున్నత స్థాయి షాపింగ్ అనుభూతిని అందిం చేందుకు తోడ్పడేలా తన ఇ-కామర్స్ యాప్ పై 'స్కాన్ 2 బై' ఫీచర్ ని ఆవిష్కరిం చింది. 'వ్యాపారం చేయడం ఎంతో సులభం' అనేది ఈ వేదిక ఆశయం. అందుకు అనుగుణంగా వాక్ ఇన్ సభ్యులు ఇ-కామర్స్ ను అనుసరించేలా చేయడం 'స్కాన్ 2 బై' ఆశయం . దేశవ్యాప్తంగా 28 ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ బెస్ట్ ప్రైస్ స్టోర్స్ లో ఈ ప్లాట్ ఫామ్ యాప్ ద్వారా ఆవిష్కరించబడిన 'స్కాన్ 2 బై' ఫీచర్ ఇప్పటికే, ఆవిష్కరించబడిన 10 రోజుల్లోనే, వాక్ ఇన్ సభ్యుల లో ఇ-కామర్స్ అనుసరించే వారి సంఖ్యను 30 శాతం అధికం చేసిందని ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆదర్స్ మీనన్ తెలిపారు.

# పశుదాణాకు దరఖాస్తుల స్వీకరణ

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : పాడి రైతులకు 75 శాతం రాయితీపై అందిస్తున్న పశుదాణాకు పాడి రైతులు దరఖాస్తు చేసుకోవాలని పశువైద్యాధికారి దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రైతులకు రాయితీ పోను కిలో రూ.6.50కు పంపిణీ చేఆస్తమని, ఒక్కో రైతుకు 200 కేజీల నుంచి 1800 కేజీల పొందవచ్చునన్నారు. ఇప్పటి వరకు మండలంలో 25 టన్నుల దాణాను రైతులకు పంపిణీ చేశామని చెప్పారు.

# రాష్ట్ర స్థాయి 400 మీటర్స్ రీలే లో బంగారు పతకంతో మెరిసిన సాయి సందీప్

### - 400 మీటర్స్ వ్యక్తిగత విభాగంలో కూడా వెండి పతకం
### - జాతీయ స్థాయిలో చోటు దక్కించుకున్న సబ్బవరం కి చెందిన వాండ్రసి సాయి సందీప్



సబ్బవరం (స్పోర్ట్స్) (విజయభాను న్యూస్) : ఆంధ్రాయూనివర్సిటీ మరియు దాని అనుబంధ కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు కి నిర్వహించిన ఏ.యూ ఇంటర్ కాలేజీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ 2021-2022 క్రీడలు ఆదివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం లో ఘనంగా ముగిశాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం జిమ్నస్టిక్స్ గ్రౌండ్ లో మూడు రోజులు అంటే శుక్ర,శని, ఆదివారం నాడు నిర్వహించిన క్రీడల్లో వివిధ విభాగాల్లో విద్యార్థులు తమ సత్తా చాటారు. అందులో 400 మీటర్స్ రీలే మరియు 400 మీటర్స్ వ్యక్తిగత పరుగు పందెం విభాగాల్లో విశాఖ జిల్లా, సబ్బవరం కి చెందిన వాండ్రసి సాయి సందీప్ బంగారు మరియు వెండి పతకాలు సాధించి జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. వాండ్రసి సాయి సందీప్ ప్రస్తుతం విశాఖ లో ఉన్న డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో(ఎల్. బి. కాలెజి)లో డిగ్రీ మొదటి సంవత్సరంలో చదువుకునేందుకు దరఖాస్తు చేసుకున్నాడు. ఆదివారం సాయంత్రం ఏ. యూ గ్రౌండ్ లో జరిగిన మెన్స్ 400 మీటర్స్ రిలే పరుగు పందెంలో ఫినిష్ రౌండ్ లో మెరుపు వేగంతో పరిగెత్తి సబ్బవరం కి చెందిన వాండ్రసి సాయి సందీప్ బంగారు పతకం గెలవడం తో పాటు జట్టు విజయానికి కీలక పాత్ర పోషించాడు. అంతేకాకుండా వ్యక్తిగత విభాగంలో కూడా 400 మీటర్స్ లో వెండి పతకం తో రెండు పతకాలు తన ఖాతాలో వేసుకున్నాడు. సాయి సందీప్ ఇప్పటివరకు జరిగిన పలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగిన 400మీటర్స్ మరియు400 హార్డిల్స్ విభాగ పరుగు పందెంలో పాల్గొని పలు పతకాలు సాధించిన సంగతి అందరికీ తెలిసిందే.విశాఖ బుల్లయ్య కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరనున్న సాయి సందీప్ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమే అని అంటున్నాడు.తనకు దాతలు ఆర్థిక, సహాయ సహకారాలు అందిస్తే జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించి భారత దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తామని అంటున్నాడు.కాగా 400మీటర్స్ రీలే పరుగు పందెం లో బంగారు పతకం , మరియు 400 మీటర్స్ వ్యక్తిగత విభాగంలో వెండి పతకం తో రెండు పతకాలు సాధించిన సాయి సందీప్ ను బుల్లయ్య కళాశాల డిగ్రీ ఫిజికల్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు అభినందించారు. ఏ.యూ డిగ్రీ విద్యార్థులు కి మూడు రోజులు పాటు నిర్వహించిన క్రీడా పోటీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం, దాని అనుబంధ కళాశాలకు చెందిన సుమారు60 కళాశాలల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు ముగిసిన క్రీడల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డాక్టర్ పి.వి.జి.డి. ప్రసాద రావు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులు కి బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ శాఖ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ విజయ మోహన్,ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫిజికల్ డైరెక్టర్లు విజయ మోహన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ డైరెక్టర్ పల్లవి, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్మయి, ఫిజికల్ డైరెక్టర్లు బుల్లయ్య కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ ఏ. పొలిరెడ్డి, డాక్టర్ లక్ష్మ రావు, ఈనాడు కోచ్ పుష్ప రాజ్, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ వలంటీర్లు,,తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన హెచ్‌పిసిసిఎల్ 'సొసైటీ ఎన్నిక'ల కోలాహలం

**- డైరెక్టర్లుగా రెండు ఫ్యానల్స్ తో పాటు ఇండిపెండెంట్లు పోటీ - పోటాపోటీ రహస్య సమావేశాలు**
**- లోకల్ వర్సస్ నాన్ లోకల్ - గెలుపుకు యాదవ సొసైటీ కార్మికుల ఓట్లే కీలకం**




ములగాడ (విజయభాను న్యూస్) : ఎన్నాళ్లో నుంచి ఎదురుచూస్తున్న హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ కాంట్రాక్టు లేబర్ సొసైటీ లిమిటెడ్ (హెచ్ పిసిసిఎస్ఎల్) ఎన్నికలు ఈ నెల 20వ తేదీన జరగనున్నాయి. ఎన్నికల ప్రకటన వెలువడిన నేపథ్యంలో సొసైటీ కార్మికులలో సందడి నెలకొంది. 2014లో జరిగిన ఈ ఎన్నికలు ప్రతీ 5సం లకు జరగవలసివున్న ఇంతవరకు జరగకపోవడంతో కార్మికులు నిరాశకు గురైయ్యారు. సుమారు 7 సం.తరువాత జరుగుతున్న ఈ ఎన్నికలలో పోటీ చేసేందుకు బరిలో దిగే సభ్యులు ఈ నెల 13వ తేదీన నామినేషన్ వేసేందుకు సిద్దపడుతున్నారు. ప్రధానంగా రెండు ఫ్యానల్స్ తో పాటు మరికొంత మంది ఇండిపెండెంటుగా పోటీ చేసేందుకు వ్యూహాలు రచించుకుంటున్నారు. సుమారు 157 మంది సభ్యులున్న ఈ సొసైటీలో ప్రస్తుతం విధులుల్ల నిర్వహించేవారు 153 వుండగా మిగిలిన 4గురు విధులకోసం బయట ఎదురుచూస్తున్నారు. అయితే ఈ 157 మందిలో స్థానిక మల్కాపురం యాదవ సమాజిక వర్గంనకు చెందిన వారు 74మంది కాగా,83మంది ఇతర ప్రాంతాలకు చెందిన వివిధ కులాలకు చెందిన వారున్నారు. అయితే ఈ ఎన్నికలలో ఎలాగైనా యాదవ సమాజాజిక వర్గంనకు చెందిన వ్యక్తులు గెలిచి అధ్యక్ష పదవిని సొంతం చేసుకోవాలని ఒక ఫ్యానల్ పావులు కదుపుతుంటే, ఎలాగైన అధ్యక్ష పదవిని ఔటర్స్ కి దక్కేలా ప్లాన్స్ వేసుకుంటున్నారు మరో వర్గం. దీంతో పోటా పోటీగా రహస్య సమావేశాలు జరుపుకుంటు నిందారోపణలు చేసుకుంటున్నట్లు ప్రచారం. ప్రధానంగా యారాడ ప్రాంతంలో ఈ సమావేశాలు జరపడంతో పాటు సభ్యుల ఇంటి వద్ద కూడా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైన ఈ ఎన్నికలలో లోకల్ నాన్ లోకల్ అనే నినాదం గట్టిగా వినబడుతుంది. ఈ ఎన్నికలలో ప్రధాన భూమిక యాదవ సమాజిక వర్గానికి చెందిన సొసైటీ సభ్యుల ఓట్లే కీలకం అని తెలుస్తుంది. యాదవ సభ్యులందరూ ఒకే యాదవ సమాజిక వర్గానికి చెందిన సొసైటీ సభ్యుల ఓట్లే కీలకం అని తెలుస్తుంది. యాదవ సభ్యులందరూ ఒకే తాటి పై వస్తే అధ్యక్ష పదవితోపాటు పాలన పగ్గాలు చేపట్టవచ్చుననే భావన కుల పెద్దలకు స్థానికులకు ఆలోచన.

......

**బరిలో నిల్చున్న వారిపై నేరారోపణలు..**

సొసైటీ ఎన్నికలో అధ్యక్ష పదవిని ఆశిస్తున్న ఒక ఫ్యానల్ కు చెందిన స్థానికేతర సొసైటీ సభ్యుడు మాజీ అధ్యక్షుడు ధనుంజయ్ పై పలు రోపణలు ఉన్నట్లు ప్రచారం. 2008-2009 మధ్య సొసైటీ కార్మికులకు చెందిన ఇన్ కం ట్యాక్స్ సొమ్మును సుమారు 5 నుంచి 10 లక్షలు మింగేసాడని. అప్పటి అరోపణల ప్రకారం ఆయన్ని అప్పటి అధ్యక్షుడు సొసైటీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని తొలగించడం జరిగినట్లు ప్రచారం. అయితే ఆ వ్యక్తి తిరిగి 2021లో మరల సొసైటీ సభ్యత్వం పొంది తిరిగి సొసైటీ కార్మికుడుగా చేరడంపై కొంతమంది సభ్యులు బహిరంగంగా వ్యతిరేకబాణాలు సంధించారు. విధులనెపంతో యాజమాన్యానికి దగ్గరగా ఉంటూ తన హవాను కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా వుంటే సొసైటీ అధ్యక్షుడుగా కొనసాగిన మారో మాజీ అధ్యక్షుడు పైడిబాబు సొసైటీ ఒక సం. సంబంధించిన ఇన్కంట్యాక్స్ సొమ్మును సభ్యులకు పంచకుండా మింగేసాడనే ఆరోపణలు చక్కర్లు కొడుతున్నాయి. అలాగే కార్మికులకు రావలసిన జీతాలలో అవకతవకలకు పాల్పడిన విషయం ఆడిట్లో బహిర్గతం అయిన ఆరోపణతో విధులనుంచి 2016 సెప్టెంబర్ మాసంలో అప్పటి అధ్యక్షుడు చెల్లిబోయినశ్రీను సొసైటీ నిబంధనల ప్రకారం తొలగించినట్లు సమాచారం. అయితే దీనిపై పైడిబాబు సొసైటీలో అవకతవకలు పాల్పడినట్లు శ్రీనివాస్ పై న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో ఆ సమస్యను న్యాయస్థానం ద్వారా ఎదుర్కొనేందుకు శ్రీనివాస్ సుమారు 12 లక్షలు సొసైటీ సొమ్మును వాడినట్లు ప్రచారం జరగడంతో కొంత మంది కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. ఇలా ఒకరి నొకరు నిందారోపణల పర్వం తారాస్థాయికి చేరిన నేపద్యంలో జరుగుతున్న ఈ ఎన్నికలు ప్రధాన్యత సంతరించుకున్నాయి. ఒకరిపై ఒకరు ఎత్తుకు పై ఎత్తు వేసుకుంటూ గెలుపుకు పావులను కదుపుకుంటున్నారు. ధనుంజయ్ ప్యానల్ గెలిస్తే సొసైటీని యాజమాన్యానికి తాకట్టు పెట్టేస్తాడనే ఒక వర్గం ఆరోపణలు చేస్తుంటే .....మరో వర్గానికి చెందిన వారు గెలిస్తే ఏకంగా యాజమాన్యంతో కుమ్మక్కై సొసైటీని నీరు గర్చే ప్రయత్నం జరుగుతుందన్న ఆరోపణలు లేకపోలేదు. అయితే గెలిచిన ప్యానెల్ ఏదైన కార్మికలకు న్యాయం జరిగేటట్లు చూడాలని తటస్థ సభ్యుల బలమైన అభ్యర్ధన. అయితే విజయం ఎవరిని వరిస్తుందో సభ్యులు ఎవరిని గెలిపిస్తారో ఫలితాలు వెలువడే వరుకు వేచి చూడల్సిందే.

# పవన్ కల్యాణ్ ఉత్తరాంధ్ర ద్రోహి

- పవన్ కళ్యాణ్ పోరాడాల్సింది కేంద్రం మీదా.
- పవన్ కళ్యాణ్ ఎంతమంది పొలిటికల్ పార్ట్‌నర్స్ ను మార్చాడు.
- కాపు సామాజికవర్గం ఓట్లే పెట్టుబడి.. ప్యాకేజీలే దిగుబడి.. ఇదీ పవన్ మార్కు రాజకీయం.
- మూడు రాజధానుల విషయంలో వెనక్కి తగ్గేది లేదని సీఎం చాలా స్పష్టంగా చెప్పారు
- విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ గా ఉంటుంది. అందులో ఎటువంటి అనుమానం లేదు
- కేంద్రం వెనక్కి తీసుకున్న వ్యవసాయ చట్టాలను సమర్థిస్తూ పవన్ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు.



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర ద్రోహి గా మిగిలిపోతారని అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ పవన్ కళ్యాణ్ పై తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ

ఉత్తరాంధ్రకు పవన్ వెన్నుపోటు పొడుస్తున్నారని,

అమరావతి మాత్రమే ఏకైక రాజధానిగా ఉండాలని ప్రకటించి విశాఖపట్టణానికి, ఉత్తరాంధ్రకు వెన్నుపోటు పొడిచిన పవన్ కల్యాణ్.విశాఖ ఉక్కు గురించి గట్టిగట్టిగా అరిచినంత మాత్రాన ఆయన చేసిన ద్రోహాన్ని ఎవరూ మరిచిపోరు. టీడీపీ నిర్మాతలు కోసం పవన్ పనిచేస్తాడు విశాఖ ఉక్కును ప్రైవేటుకు అప్పగిస్తున్నది ఎవరు? బీజేపీ. మరి బీజేపీ మీద కాకుండా, వైయస్ఆర్ కాంగ్రెస్ మీద ఉద్యమం ఏమిటి? డైలాగులు ఏమిటి? సినిమా ప్రొడ్యూసర్స్ ప్యాకేజీ ఇస్తే ఏది మాట్లాడమంటే అది మాట్లాడిన అలవాటు ఆయనకు పోలేదు. ఇక్కడా "టీడీపీ నిర్మాతలు" ఏది మాట్లాడమంటే అదే మాట్లాడుతున్నాడు.

- ఉత్తరాంధ్రలో ఉన్న విశాఖ ఉక్కు గురించి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నిన్న మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆరు గంటల దీక్ష చేసి, నాలుగు మాటలు మాట్లాడితే.. ఈ ప్రాంతప్రజలు ఎవరూ నమ్మరు. ఎందుకంటే.. ఎన్నికల ప్రచారం సమయలో కర్నూలుకు వెళితే కర్నూలే రాజధాని అన్నాడు, విశాఖకు వస్తే విశాఖ ఈ ప్రాంతానికి రాజధాని అన్నారు. అమరావతికి వెళితే అమరావతే రాజధాని అంటారు. ఎన్నికలు అయిపోయాక, అమరావతి ఒక్కటే రాజధాని అని మాట్లాడుతున్నాడు. ఉత్తరాంధ్ర ప్రజలకు ద్రోహం చేస్తున్నాడు. పవన్ కళ్యాణ్ ఎంతసేపటికీ పొలిటికల్ ప్రొడ్యూసర్స్ తో తనకు ఉన్న టర్మ్స్ అండ్ కండిషన్స్ ప్రకారం వారు ఏం చెబితే అదే మాట్లాడతారు తప్ప ఉత్తరాంధ్ర ప్రాంతం, రాయలసీమ ప్రాంతం ఏమైపోయినా పర్వాలేదు అన్నది ఆయన సిద్ధాంతం. రాష్ట్రం, ఎవరు ఏమైపోయినా పర్వాలేదు కానీ, తన పొలిటికల్ పార్ట్‌నర్స్ బాగుండాలని పవన్ మాట్లాడుతున్న మాటల్ని చూశాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారు విశాఖను ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా ప్రకటిస్తూ.. రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లో అభివృద్ధి-పాలన వికేంద్రీకరణ జరగాలని, వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలోని విశాఖ నగరాన్నిఎగ్జిక్యూటివ్ రాజధానిగా ప్రకటించి ఒక గుర్తింపు తీసుకువచ్చారు. దేశంలోనే ఉన్నత నగరంగా, రాష్ట్ర రాజధానిగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తరాంధ్రలో ఉన్న విశాఖ ఉ?క్కు కోసం విజయవాడలో పవన్ కళ్యాణ్ ఉద్యమం అట. ఆయన చేసిన దీక్షలో అమరావతి రైతులు వచ్చి పవన్‌ను రాయలసీమ రమ్మని ఆహ్వానం పలికారట. బాబు, పవన్ కళ్యాణ్ లు ఏం డ్రామాలు ఆడతారు..?. తన గురించి, తన రాజకీయ పార్టీ గురించి ప్రజలు ఏమనుకుంటారనే కనీస ఇంగిత జ్ఞానం కూడా లేదు. తాను చేసిన ప్రసంగాలు, ప్రభుత్వం మీద చేస్తున్న విమర్శలు, వ్యాఖ్యలు కనీసం ఆలోచన లేకుండా ఉన్నాయి. విశాఖ ఉక్కు ఎవరిది? విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తున్నది ఎవరు? కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అవునా.. కాదా? అలాంటిది, కేంద్రంలోని బీజేపీ మీద కాకుండా వైయస్సార్ సీపీ మీద అభాండాలు వేయడం, విమర్శలు చేస్తుండటం విడ్డూరం.పవన్ కళ్యాణ్ పోరాడాల్సింది ఎవరి మీద, కేంద్రం మీదా.. రాష్ట్రం మీదా. బీజేపీ మీద ఉద్యమం చేయకుండా వైయస్సార్ సీపీ మీద ఉద్యమం చేస్తామని పవన్ కళ్యాణ్ ప్రకటన చేస్తున్నాడు. అధికారంలో ఉన్నప్పుడూ.. లేనప్పుడూ ఎప్పుడూ జగన్ గారి మీద, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేయడం ఆయనకు అలవాటు అయిపోయింది. సినిమాల్లో డైరెక్టర్ ఏం చెబితే అది చెప్పడం. కమర్షియల్‌గా హిట్ రావాలంటే ఏ డైలాగ్స్ చెబితే బాగుంటుందంటే వాటిని వాడటం, స్క్రిప్ట్ ఏది ఉంటే అది చెప్పడం పవన్‌కు బాగా అలవాటు. అలాగే నిన్న కూడా కేంద్రానిది తప్పు లేదట. కాని రాష్ట్ర ప్రభుత్వం వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో పోరాటం చేయాలట. ఆయన మాట్లాడేది కనీసం ఆయనకు అయినా అర్థమవుతుందా..?బాబు-పవన్ ల డ్రామా రిపీట్.

2019లో టీడీపీ చెప్పినట్టుగా డ్రామా ఆడి.. గాజువాకలో, భీమవరంలో టీడీపీ క్యాండిడేట్ ను పెట్టకుండా మంగళగిరిలో జనసేన క్యాండిడేట్ లేకుండా అంతా ప్యాకేజీగా నడిపించారు. ఇప్పుడు 2024లో.. టీడీపీ-జనసేన కాంబినేషన్ లో, బీజేపీ వస్తానంటే కలుపుకుని.. లేదంటే చివరిలో బీజేపీకి సొడ్డు కొట్టి మళ్ళీ కూటమి కట్టడానికి డీల్ రెడీ అయింది. అందులో భాగంగానే ఈ డైలాగులు.

- 2014 నుంచి 2019 వరకూ ప్రధాని మోదీ మీద, బీజేపీపైన విమర్శలు చేసిన పవన్ కళ్యాణ్.. 2019 ఎన్నికల తర్వాత బీజేపీతో జత కట్టాడు. ఇవాళ బీజేపీ తీసుకున్న విధానాలన్నీ దేశం కోసం తీసుకుంటున్న విధానాలు అని చెప్పడం, చివరకు మోదీ చేసిన నూతన వ్యవసాయ చట్టాలను, వాటిని వెనక్కి తీసుకున్న తర్వాత కూడా, ఆ చట్టాలను సమర్థిస్తూ పవన్ మాట్లాడిన మాటల్ని చూస్తే ఆయనకు చట్టాల మీద అవగాహన ఎంత ఉందో అర్థమవుతుంది.

అసలు పవన్‌కు ప్రస్తుతం నడుస్తున్న రాజకీయాల మీద, ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాల మీద, రైతులు ఎదుర్కొంటున్న అంశాల మీద కనీస అవగాహన లేకుండా మాట్లాడటం చూశాం. ఇలాంటి నాయకుల్ని ఏమనాలి. కనీసం చిత్తశుద్ధి, అవగాహన, ఒక సిద్ధాంతం లేకుండా మాట్లాడుతున్న మాటల్ని ఎలా చూడాలి.తెర వెనుక పవన్ రాజకీయాలు పవన్ కళ్యాణ్ 2019 ఎన్నికల్లో గాజువాక, భీమవరం నుంచి పోటీ చేశారు. పవన్ గాజువాక, భీమవరంలో పోటీ చేశారని అందుకే తాను ప్రచారానికి రాలేదని విశాఖలో జరిగిన పార్టీ సమీక్ష సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఇక చంద్రబాబు తనయుడు లోకేష్ మంగళగిరిలో పోటీ చేస్తున్నారు కనుక అందుకే జనసేన నుంచి పోటీ వద్దని పవన్ మానేస్తాడు. వీళ్ళు ఎటువంటి రాజకీయాలు చేశారో రాష్ట్ర ప్రజలంతా చూశారు. దాని ద్వారానే వైయస్సార్ సీపీ, జగన్‌గారిని విమర్శించాలి, బురద చల్లాలి, ప్రభుత్వ ఇమేజ్‌ను డ్యామేజ్ చేయాలని పవన్ తాపత్రాయపడుతున్నారు. చివరకు ఈయన మార్క్ రాజకీయం ఏంటంటే కాపు సామాజిక వర్గం ఓట్లను పెట్టుబడిగా పెట్టి... వాటి ద్వారా ప్యాకేజీలను రాబట్టుకోవాలన్నదే, దీనిని ప్రజలంతా గమనించాలి. కాపు సామాజికవర్గం ఓట్లే పెట్టుబడి.. ప్యాకేజీలే దిగుబడి.. ఇదీ పవన్ మార్కు రాజకీయం.

- ఇందులో భాగంగానే వైయస్సార్ సీ ప్రభుత్వం మీద పవన్ కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజల అభ్యున్నతికి నిత్యం పని చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై, రాష్ట్రాన్ని ఉన్నతస్థాయిలో నిలబెట్టాలని పనిచేస్తున్న జగన్ మోహన్ రెడ్డిగారి గురించి ఇలాంటి వ్యక్తులా మాట్లాడేది?

- ఒకవైపు ఉత్తరాంధ్ర ప్రాంతానికి ద్రోహం చేస్తూ, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ విషయంలో కేంద్రాన్ని ప్రశ్నించకుండా.. మా మీద ఉద్యమం చేస్తామనడం హాస్యాస్పదంగా ఉంది. మీరు ఉద్యమం చేయాల్సింది బీజేపీ మీద, కేంద్ర ప్రభుత్వం మీద.

- రాష్ట్రానికి గానీ, రాష్ట్ర ప్రభుత్వానికి కానీ విశాఖ ఉక్కులో ఒక్క పర్సెంటేజ్ షేర్ కూడా లేదు. అయినా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. ఈ అంశంపై కేంద్రానికి, ప్రధానమంత్రిగారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌గారు రెండు పర్యాయాలు లేఖలు రాశారు. పార్లమెంట్‌లో అనేకసార్లు మా ఎంపీలు ఈ అంశాలను లేవనెత్తారు.

- అలాంటిది, పవన్ కళ్యాణ్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తప్పుపడుతూ మాట్లాడటం అంటే ఆయన రాజకీయంగా ఎక్కడ ఉన్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి. పవన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అమర్నాథ్ పేర్కొన్నారు.

## బీజేపీ సమన్వయకర్త కొప్పల రామ్‌కుమార్ అధ్వర్యంలో

# దివ్య కాశీ... భవ్య కాశీ ప్రారంభోత్సవం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీ కాశీ పుణ్య క్షేత్రానికి ఎంపీగా గెలిచిన నాటి నుండి దేవాలయాన్ని అభివృద్ధి చేసి దివ్య కాశీ.. భవ్య కాశీ గా సోమవారం ప్రారంభించిన ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని విశాఖ దక్షిణ నియోజకవర్గం, మహారాణీ పేట మండలం 29 వవార్డ్, ఆంతోని నగర్, రామ జోగి పేట లో గల శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయము నందు ప్రత్యక్ష ప్రసార వీక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విశాఖ దక్షిణ నియోజకవర్గం బీజేపీ సమన్వయకర్త కొప్పల రామ్ కుమార్ అధ్వర్యంలో జరుగగా అనకాపల్లి పార్లమెంట్ జిల్లా బీజేపీ ఇంఛార్జి ఎస్‌విఎస్.ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కాశీ క్షేత్రం యొక్క విశిష్టతను అక్కడికి విచ్చేసిన హిందూ బంధువులందరికీ తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో బిజెపి విశాఖ పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్ యాదవ్, బీజేపి మెడికల్ సెల్ కన్వీనర్ రుపాకుల రవి కుమార్, ఉపాధ్యక్షులు చొక్కాకుల రాంబాబు, కార్యదర్శి మంత్రి శాలివాహన, ఓబిసి మోర్చా అధ్యక్షులు పల్లి శ్రీనివాసులు నాయుడు, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల దీపక్, సీనియర్ బీజేపీ నాయకురాలు కురాడ పావని, పల్లా చలపతి, దుర్గాలమ్మ గుడి మండలం అధ్యక్షులు హరీష్ (మున్నా) గర్ల తో పాటు ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించి అనంతరం నారాయణ సేవ లో పాల్గొన్నారు.

# స్పందనలో 38 అర్జీలు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో గోవిందరావు

నర్సీపట్నం (విజయభాను న్యూస్) : ప్రజా సమస్యల పరిష్కారవేదిక స్పందనలో భాగంగా సోమవారం ప్రజల నుండి 38 అర్జీలు అందాయని రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ గోవింద రావు తెలిపారు. ఈ సందర్భంగా స్పందనలో వచ్చిన అర్జీలను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్క రించాలని అధికారులను అదేశించారు. గొలుగొండ మండలం పాకల పాడుకు చెందిన ఉప్పరాపల్లి తాతాజీ తన కుటుంబం ఉంటున్న కమ్మల పాకను అనుకొని ఉన్న స్థలాన్ని వేరొకరు ఆక్రమించు కొని వెళ్ళడం లేదని, తన స్థలం ఇప్పించాలని కోరారు. నాతవరం గునుపూడి గ్రామం సూరిబాబు తన గ్రామంలో ఉన్న పశువుల ఆసుపత్రిలో పని చేస్తున్న డాక్టర్ డిప్యూటేషన్‌లో వేరే చోట పనిచేస్తున్నారని, ఇక్కడ స్టాఫ్ కూడా ఎవరూ లేకపోవడంతో పాడి రైతులు ఇబ్బంది పడుతున్నారని, డాక్టర్ డిప్యూటేషన్ కాన్సిల్ చేయాలని కోరారు. రోలుగుంట మునిపల్లి గ్రామం శానాపతి సత్యనారాయణ సర్వే నంబరు 320లో 95-44లో ఉన్న ప్రభుత్వ పోరంబోకు స్థలాన్ని జిరాయితీ భూమిగా రికార్డులను తారుమారు చేశారని సదరు భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకొని పేద రైతులకు పట్టాలు ఇప్పించాల్సిందిగా కోరారు. గొలుగొండ మండలం అమ్మపేట కాపారపు రాజేశ్వరి సర్వే నంబరు 58/3లో 1.98 సెంట్ల భూమిని సాగు చేసుకుంటున్నామని, పాస్ బుక్ మంజూరు చేయాల్సిందిగా కోరారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో గల జామియా మసీదు మేనేజింగ్ కమిటీ చైర్మన్ సయ్యద్ హుస్సేన్ దరఖాస్తులో సదరు మసీదుకు ఓటీఎస్ పథకం కింద యాజమాన్య హక్కులను కల్పించాల్సిందిగా కోరారు. నాతవరం మండలం శృంగవరం గ్రామం గుడివాడ రమణ అర్జీలో ఖాతా నంబరు 542లో 0.50 సెంట్ల సాగు భూమిలో ప్రభుత్వం వారు బలవంతంగా పాల డైరీ పెట్టడానికి స్థలం తీసుకుంటున్నారని, అపాలని కోరారు. నాతవరం మండలం వైడీపేట గ్రామం చిరుకూరి అప్పారావు సర్వే నంబరు 3లో 0.39 సెంట్ల భూమికి ధృవపత్రం, అడంగల్ కాపీ ఇప్పించాల్సిందిగా కోరారు. ఈ స్పందన కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బస్కిలో ఆర్టీసీ బస్సు సేవలు


# పున ప్రారంభించి, కొనసాగించాలి.!



అరకులోయ (విజయభాను న్యూస్) : మండలంలోని బస్కి . పంచాయతీలో బస్సు సౌకర్యలు కలిపించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. శాంతకుమారి ఆదేశాల మేరకు అరకు వేలి మండల కేంద్రంలో బస్కి ఆటో స్టాండ్ వద్ద అరుకు వేలి కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి శెట్టి భగత్ రాం.ఆధ్వర్యంలోసోమవారం నిరసన కార్యక్రమం చేపట్టరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.!

అరకు వేలి నుండి బస్కి వరకు తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని, సుమారు 25 కిలోమీటర్లు మేర రోడ్డు చాలా అస్తవ్యస్తంగా అధ్వానంగా మారిందని పెద్ద పెద్ద గుంతలతో ప్రయాణికులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. కరోనా వైరస్ విజృంభణతో రాష్ట్ర ప్రభుత్వం లాక్‌డౌన్ విధించడంతో ఆర్టీసీ బస్సు సౌకర్యం నిలిచి పోయిందని, నాటి నుండి నేటి వరకు ఆర్టీసీ బస్సు సేవలు అరకు వేలి మండలంలోని బస్కీ వరకు ఆర్టిసి బస్సు నిలిచి పోవడంతో మారు మూల గిరిజన ప్రజలు విద్యార్థులు, ఉద్యో గస్తులు, చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఐతే లాక్‌డౌన్ తర్వాత తిరిగి పునరుద్దరణ కాక పోవడంతో ప్రయాణికులు నానా తంటాలు పడుతున్నారని, ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం అని చెబుతున్న అధికారులు బస్సు నడపకపోవడంతో మండల ప్రజలు మండిపడుతున్నారని, వారు అన్నారు. పలు అవసరాల నిమిత్తం నిత్యం ప్రజలు మండల కేంద్రమైన అరకు వేలి పట్టణానికి రాకపోకలు సాగిస్తుంటారని, రోడ్డు పలుచోట్ల పెద్ద పెద్ద గుంతలు పడడంతో చాలా సంక్లిష్టంగా మారిందని వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు, ప్రమాదాలకు గురి అవుతున్నారని, దీంతో తాము మారుమూల గ్రామ పంచాయతీలు బస్కి, చొంపి, మాడగడ, పంచాయతీ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి తారు రోడ్డు సౌకర్యం కల్పించి ఆర్టీసీ బస్సు సేవలు అందించాలని, వారు నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాచిపెంట చిన్నస్వామి అరకు కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ కార్మికుల సంక్షేమ అభివృద్ధికి పాటుపడతాం



ములగాడ (విజయభాను న్యూస్) : హెచ్‌పిసిసిఎల్ఎస్ఎల్ కార్మికుల సంక్షేమానికి, అభి వృద్ధికి పాటుపడతాం అని సొసైటీ మాజీ అధ్యక్షులు ఎన్ వి రమణ తెలిపారు. యారాడ పార్క్ వద్ద నున్న సొసైటీ కార్యా లయంలో కార్మిక సేవా టీం ప్యానెల్ పై నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారులకు సోమ వారం అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీలో ఇద్దరు మాజీ అధ్యక్షులు చేసిన నిర్వాహనికి కార్మికులు ఆర్థికంగా బలై పోయారని ఆవేదనను వ్యక్తం చేసారు. లక్షల సొమ్ము పక్క దారి పట్టించి అవినీతికి పాల్పడి తిరిగి సొసైటీ సభ్యులుగా జాయిన్ అవడం దారుణం అని అన్నారు. కార్మికుల కష్టాన్ని సొమ్ము చేసుకొని అవినీతికి పాల్పడి తిరిగి సొసైటీ ఎన్నికలో పోటీ చేయడం అన్యాయమని అన్నారు. కార్మికులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. తమ ప్యానెల్ ను గెలిపిస్తే అవినీతి రహిత పాలన తో పాటు, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. తమ ప్యానెల్ కి కార్మికులు అఖండ విజయం చేకూర్చాలని కోరారు.

# వెలిగొండపై ఇంకా డీపీఆర్ అందలేదు

## - రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూ ఢిల్లీ(విజయభాను న్యూస్) : వెలిగొండ ప్రాజెక్ట్‌కు సంబంధించి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్‌ఎంబీ)కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఇంకా డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) అందలేదని జల శక్తి శాఖ మంత్రి గజేంద్ర షెకావత్ సోమవారం రాజ్యసభలో వెల్లడించారు. వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ టెక్నో-ఎకనమిక్ మదింపు కోసం వెలిగొండ ప్రాజెక్ట్ ప్రతిపాదన కూడా కేంద్ర జల సంఘానికి అందనందున జల శక్తి మంత్రిత్వ శాఖ సలహా సంఘం వెలిగొండ ప్రాజెక్ట్‌ను ఆమోదించలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 11వ షెడ్యూలు కింద నిర్దేశించిన ప్రాజెక్ట్‌లను (వెలిగొండతో సహా) పూర్తి చేయడానికి అనుమతించినందున వెలిగొండను ఆమోదం పొందిన ప్రాజెక్ట్‌గా పరిగణించి దానిని పూర్తి చేసి ఆపరేట్ చేయడానికి అనుమతించాలని గత అక్టోబర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జల శక్తి మంత్రిత్వ శాఖను కోరినట్లు షెకావత్ తెలిపారు. అలాగే కేఆర్ఎంబీ పరిధిని నిర్దేశిస్తూ నోటిఫికేషన్ వెలువడిన ఆరు మాసాలలోగా వెలిగొండకు క్లియరెన్స్‌లు పొందాలన్న నిబంధనలు కూడా విధించవద్దని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరినట్లు ఆయన చెప్పారు. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు గత ఆగస్టు 15న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం వెలిగొండ ప్రాజెక్ట్ ఆమోదం పొందని ప్రాజెక్ట్‌ల జాబితాలోనే ఉన్నట్లు మంత్రి తెలిపారు. కేఆర్ఎంబీ నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఆమోదం పొందని ఏ ప్రాజెక్ట్ అయినా షెడ్యూలు 1, 2 లేదా 3లో చేర్చినంత మాత్రాన ఆ ప్రాజెక్ట్‌లు అనుమతి పొందినవిగా పరిగణించడానికి వీలు లేదు. అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం మేరకు షెడ్యూళ్ళలో పూర్తి చేసిన లేదా నిర్మాణంలో ఉన్న ఆమోదం పొందని ప్రాజెక్ట్‌లపై మదింపు జరిగి ఆమోదం పొందాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

# 'డయల్ యువర్ మేయర్' మరియు 'స్పందన' కార్యక్రమములు నిర్వహించిన మేయర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : డయల్ యువర్ మేయర్ కార్యక్రమంనకు 24 ఫోన్ కాల్స్, "స్పందన" కార్యక్రమంనకు 47 ఫిర్యాదులు వచ్చాయని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. సోమవారం ఆమె జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తో కలసి జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరం నందు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా డయల్ యువర్ మేయర్ కార్యక్రమం, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01గంట వరకు "స్పందన" కార్యక్రమం నిర్వహించారు. డయల్ యువర్ మేయర్ కార్యక్రమంలో ఎడిసి-1 విభాగమునకు 01, ప్రధాన ఇంజినీరింగ్ విభాగమునకు 11, పట్టణ ప్రణాళికా విభాగమునకు 05, పబ్లిక్ హెల్త్ విభాగమునకు 04, యుసిడి విభాగమునకు 01, హార్టికల్చర్ విభాగమునకు 01, పి.ఆర్.ఒ విభాగమునకు 01, మొత్తము 24 ఫిర్యాదులు ఫోను ద్వారా స్వీకరించారు. "స్పందన" కార్యక్రమంలో స్వీకరించిన 47 ఫిర్యాదులు: "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులు ఒకటవ జోనుకు 02, రెండవ జోనుకు 10, మూడవ జోనుకు 08, నాలుగవ జోనుకు 12, అయిదవ జోనుకు 03, ఆరవ జోనుకు 03, ఎనిమిదవ జోనుకు 05, మెయిన్ ఆఫీసునకు 04, మొత్తము 47 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన కమీషనర్ ఉన్నతాధికారులతోను, జోనల్ కమిషనర్లతోను మాట్లాడుతూ డయల్

యువర్ మేయర్, స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకుగాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, మూడవ జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, ఎఎంఒహెచ్ లక్ష్మి తులసి, ఎ.డి.(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస రావు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# వైభవంగా ముగిసిన మహాచండీ యాగం

## - శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర మహా స్వామి హాజరు
## - పాల్గొన్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం: నగరంలోని పీఎన్ కాలనీలో ప్రముఖ వ్యాపారవేత్త సూర శ్రీనివాస రావు నివాసంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న మహాచండీ హోమం సోమవారం అంగరంగ వైభవంగా ముగిసింది. శ్రీ శారదా పీఠం జిల్లా కన్వీనర్ ఆరవెల్లి సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి విశాఖ శారదా పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర మహా సరస్వతి స్వామీజీ, డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ హాజరయ్యారు. ముందుగా స్వామీజీకి చిలకపాలెం జంక్షన్ వద్ద సుమారు వంద కార్లు, 500 బైక్ లతో ర్యాలీ నిర్వహించి ఘనస్వాగతం పలికారు. స్వామీజీ అరసవిల్లి చేరుకుని శ్రీ సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం సూర శ్రీనివాసరావు ఇంటికి చేరుకొని మహాచండీ హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ లోకకల్యాణార్థం మహాచండీ హోమం నిర్వహించిన శ్రీనివాసరావును అభినందించారు. అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎం ఎల్ సి పాలవలస విక్రాంత్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, వైసీపీ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షురాలు కిల్లి కృపారాణి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఎంవీ పద్మావతి, సుంకరి కృష్ణ, చౌదరి సతీష్, కోండ్రు జగదీష్, కిల్లి రామ్మోహన్రావు, ఉట్ల శ్రీను, గుంట జ్యోతి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం, మద్దిపాడు మండలం, నేలటూరు గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి

# బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా

## - 14వ వార్డు సమస్యలు సత్వరమే పరిష్కరించండి
## - కమిషనర్ జి.లక్ష్మీశ తో కలసి కార్పొరేటర్ అనిల్‌కుమార్ రాజు వార్డు పర్యటన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : బహిరంగ ప్రదేశాలలోను, ఖాళీ స్థలాలలోను చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే జరిమాన విధించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్ 14వ వార్డు పరిధిలోని సీతమ్మధార, బిలాల్ కాలనీ, ఎఎస్ఆర్ నగర్, ఆంధ్రాబ్యాంక్ లే-అవుట్ పరిసర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజ్ తో కలసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ పర్యటిస్తూ వార్డులో చాల చోట్ల వ్యర్థాలు, భవన నిర్మాణ వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని వాటిని వెంటనే తొలగించాలని, బహిరంగ ప్రదేశాలలోను, ఖాళీ స్థలంలో వ్యర్థాలు వేయకుండా కావలిసిన చర్యలు చేపట్టాలని, వ్యర్థాలు వేస్తున్నవారిని గమనించి వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు.

కాలువలలో పూడికలు సరిగా తీయడంలేదని కాలువలను వెంటనే శుభ్రపరచాలని, వార్డులో యూజర్ చార్జీలు వసూళ్ళను వేగవంతం చేయాలని, రోడ్డు కార్నర్ లో అనధికారంగా ఉన్న దుకాణాలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

వార్డులోని సుజన పార్కు ఆవరణలో ఫలసాయాన్నిచ్చే మొక్కను కమిషనర్ నాటారు. అదే పార్కు యొక్క ప్రహరి గోడ శిదిలావస్థలో ఉందని కొంతభాగం పడిపోయినందున నూతనంగా నిర్మించాలని, పిల్లల కొరకు ఒక బహిరంగ జిమ్ ఏర్పాటు చేయాలని వార్డు కార్పొరేటర్ కోరగా కమిషనర్ స్పందిస్తూ వాటిని పరిశీలించి తగిన చర్యలు చేపడతామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని, సీజనల్ వ్యాదులైన

మలేరియా, డెంగ్యూ వ్యాపించకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, మూడవ జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, ఎ.డి.(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, ఎఎంఒహెచ్-3 లక్ష్మి తులసి, కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస రావు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.






# వ్యవసాయ రుణాల మంజూరులో ఏపీ టాప్

- వైద్య రంగంలో ఏపీలో నవశకం మొదలవుతుంది
- పార్లమెంటుపై ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి నివాళులు
- లంబసింగి అందాలు చూసేందుకు టూరిజం శాఖ ప్రత్యేక ప్యాకేజీ.
- విదేశీ ఎగుమతుల్లో ఏపీ మరో మెట్టు
- ట్విట్టర్ లోఎంపీ (రాజ్యసభ) విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రుణాల మంజూరులో దేశంలోనే అధికంగా ఉందని వైస్ఎస్ఆర్ సిపి పార్లమెంటరీ నాయకుడు విజయసాయిరెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రుణాల వాటా 13.70 శాతం కాగా ఏపీలో ఏకంగా 32.55 శాతం ఉందన్నారు. ఆర్బీఐ అధ్యయనంలో ఈ అంశాలు వెల్లడయ్యాయాని ఆయన చెప్పారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ప్రోత్సాహక చర్యలతో బ్యాంకులు రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నారని వెల్లడించారు. ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై విజయసాయిరెడ్డి స్పందించారు. గ్రామీణ ప్రజలకు చేరువలోనే మెరుగైన వైద్యం అందించాలన్నదే సీఎం జగన్ మోహన్ రెడ్డి సంకల్పమని ఆయన చెప్పారు. అందులోభాగంగా రాష్ట్రంలో ఇప్పుడున్న 11 ప్రభుత్వ వైద్య కళాశాలలకు అదనంగా రూ.7880 కోట్లతో మరో 16 కాలేజీల నిర్మాణానికి పూనుకున్నారని, తద్వారా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయాని చెప్పారు. 20 ఏళ్ల క్రితం పార్లమెంటుపై దాడి ఘటనలో ప్రాణాలు కోల్పోయి భద్రతా సిబ్బందికి పార్లమెంట్ లో ఆయన నివాళులు అర్పించారు. అప్పటి ఘటనలో మరణించిన భద్రతా సిబ్బందిని ఆయన ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

## లంబసింగి అందాలు చూసేందుకు టూరిజం శాఖ ప్రత్యేక ప్యాకేజీ




మంచు కురిసేవేళలో ఆంధ్రా కాశ్మీర్ లంబసింగి అందాలను తెల్లవారుఝామునే వీక్షించేందుకు ఏపీ టూరిజం శాఖ ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిందని ఆయన చెప్పారు. విశాఖ హరిత హోటల్ నుంచి ప్రతి రోజు మధ్యాహ్నం1.30 గంటలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసిందని వెల్లడించారు. లంబసింగిలోనే పర్యాటకులు బసచేసి పాడేరు ప్రకృతి అందాలను, జలపా తాలు వీక్షించొచ్చని చెప్పారు. రాష్ట్రంలో జగన్ గారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్ట్ హబ్స్ సత్ఫలితాలిస్తున్నాయని చెప్పారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరునెలల్లో అత్యధిక ఎగుమతులు చేసిన టాప్-20 జిల్లాల జాబితాలో విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలు చోటు దక్కించుకున్నాయని చెప్పారు.విశాఖ జిల్లా 14 వస్థానంలో నిలవగా, తూర్పుగోదావరి జిల్లా 18వ స్థానంలో నిలిచిందని ఎంపీ విజయ సాయిరెడ్డి చెప్పారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com